# జిల్లాలో 95 మంది పోలీసు సిబ్బందికి స్థానచలనం

ఆదర్శంగా పనిచేయాలి ఎస్పీ రాహూల్‌హెగ్డే

16వ పేజీలో...




నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 13, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు








- మెజార్టీ స్థానాల గెలుపుపై దృష్టి
- ప్రచారం చేయనున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- మార్చి I వరకు కొనసాగనున్న యాత్రలు

## విజయసంకల్పయాత్రకు

# బిజేపీ సమాయత్తం

ప్రభాతవార్త, సూర్యాపేట : శాసనసభ ఎన్నికల్లో ఆశించిన స్థానాల్లో బిజేపీ అభ్యర్థులు గెలుపొందకపోవడంతో లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల గెలుపుకై బీజేపీ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుంది. కేంద్రంలో మూడవ సారి నరేంద్రమోడీని ప్రధానమంత్రిగా చేయాలనే తలంపుతో బీజేపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ మెజార్టీ స్థానాలను గెలుపించుకునేందుకు కృషి చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ త్వరలో జారీ కానందున ఇప్పటి నుండే క్షేత్ర స్థాయి నుండి పార్టీ శ్రేణులు ఉత్తేజాన్ని నింపేలా బీజేపీ కార్యచరణ రూపొందించింది. శాసనసభ ఎన్నికల్లో బీసీని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చింది. మెజార్టీ స్థానాల్లో బీసీ అభ్యర్థులు పోటు చేసేందుకు అవకాశం కల్పించింది. అయినప్పటికి బీసీ నినాదం పెద్దగా పనిచేయకపోడంతో లోక్ సభ ఎన్నికల్లో సదరు పరిస్థితులు పునరావృతం కాకుండా ఉంటేందుకు పక్కా ప్రణాళికలతో బీజేపీ ముందుకు వెళ్తుది. ఈ నేపథ్యంలో ఈ నెల 20 నుండి మార్చి I వరకు రాష్ట్ర వ్యాప్తంగా బిజేపీ విజయసంకల్ప యాత్ర ప్రారంభించనునంది.

2లో...



## గంజాయి

# కలకలం

### ఫాస్ట్ ఫుడ్ సెంట్రలో విక్రస్తున్న గంజాయి

మిర్యాలగూడ/ మాడ్గులపల్లి, ప్రభాతవార్త : పచ్చని పల్లెల్లో గంజాయి కలకలం రేపి ముక్కుపచ్చలరని యువకులను మత్తులో ముంచి జీవితాలను చిత్తుచేస్తుంది. ప్రధానంగా యువతను లక్ష్యంగా ఎంచుకొని గంజాయి మత్తుకు అలవాటు చేస్తూ మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలోని ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి, గంజాయి చాకోలెట్లను విక్రస్తున్న యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన సోమవారం మాడ్గులపల్లిలో చోటుచేసుకుంది.

2లో...

# గల్ఫ్ దేశాలలో కార్మికుల అవస్థలు

- గల్ఫ్ దేశాలలో 88 లక్షల మంది కార్మికులు
- కార్మికులకు కరువైన సామాజిక భద్రత,
- ఇమిగ్రేషన్ యాక్ట్ 1983ను ఆధునీకరించాలి
- విద్యాసంస్థలలో గల్ఫ్ కార్మిక పిల్లలకు ఉచిత అనుమతులు, రాయితీలు అమలు చేయాలి

నల్లగొండ,ప్రభాతవార్త : ఉన్న ఊరును కన్న తల్లిదండ్రులను,భార్య పిల్లలను వదిలి నాలుగు రాళ్లు సంపాదిస్తామని గల్ఫ్ దేశాలకు వెళ్లిన వలస కార్మికులు అనేక అవస్థలు పడుతూ దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారు. అప్పులు చేసి గల్ఫ్ దేశాలకు వెళ్లిన వలస కార్మికులు ఎజెంట్లు మోసాలు చేయడంతో పాటు గల్ఫ్ దేశాలలో లక్షల మంది కార్మికులకు సరైన పనులు దొరకక దొరికిన పనిలో కంపెనీలు వేతనాలు సక్రమంగా ఇవ్వక వసతులు లేక,అనారోగ్యాల పాలవుతూ అనేకమంది మృతి చెందిన కంపెనీలు ఇచ్చే, బెనిఫిట్స్ నిబంధన ప్రకారం ఇవ్వక అంతే కాకుండా మృతి చెందిన మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించడంలో కూడా అనేక ఇబ్బందులు పడుతున్న ఆయా కుటుంబాల ఆవేదనలు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తుతున్నాయని చూపి చూడనట్లు వ్యవహరిస్తున్నాయని వలస కార్మిక కుటుంబాలు ఆవేదన చెందుతున్నారు.



2లో...

# విజయసంకల్పయాత్రకు బిజేపీ సమాయత్తం

మొదటి పేజీ తరువాయి

గ్రామాలలో ఇప్పటికే సంకల్పకార్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల స్థాయిల్లో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గత పదేండ్లలో ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న గ్రామాలలో విస్తృత ప్రచారం కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు ప్రజలకు పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేయనున్నారు. బీజేపీ రాష్ట్ర శాఖ ఐదు బస్సు యాత్రలను ఈ యాత్ర కొనసాగనుంది. బీజేపీ నిర్వహించే విజయ సంకల్పయాత్రకు ఐదు పేర్లు పెట్టారు. కొమరంభీ, శాతవాహన, కాకతీయ, భాగ్యనగర, కృష్ణమ్మ యాత్రలుగా నామకరణం చేశారు. కృష్ణమ్మ యాత్ర నల్లగొండ, మహబూబ్‌నగర్ ఎంపీ సెగ్మెంట్‌లలో నిర్వహించనున్నారు. ఈ యాత్ర ద్వారా ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు బీజేపీ ప్రయత్నిస్తుంది. ఇప్పటికే లోక్ సభ నియోజకవర్గాల వారీగా కో.ఆర్డినేటర్‌లను నియమించారు. ఆయా నియోజకవర్గాల్లో బాగ్యులు సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను సైతం ఈ ఎన్నికల్లో బీజేపీ ప్రచారం చేయనుంది. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నిర్ణయించిన గడువులోగా అమలు చేయకపోతే ఎన్నికల ప్రచారంలో బీజేపీ కాంగ్రెస్‌పై విమర్శన అస్త్రాలు గుప్పించేందుకు సిద్ధం అవుతుంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలుపుకోవడం లేదని, ప్రజలకు తెలియజెప్పేందుకు సిద్ధం అవుతుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు చర్యలు తీసుకుంటుంది. బీజేపీ, ఈ ఎన్నికలలో మెజార్టీ స్థానాలను గెలుచుకునేందుకు ఇదే సంకల్పయాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తుంది. ఈ నెల 20 నుండి గ్రామాల్లో సైతం పోస్టర్‌లను విడుదల చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం అవుతుంది. టిక్కెట్లు ఆశిస్తున్న ఆశావాహులు సైతం ఈ యాత్ర విజయవంతానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ కూడా అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధం అవుతుంది. నియోజకవర్గాల వారీగా సమావేశాలు కూడా నిర్వహించింది. నేడు నల్లగొండలో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ నాయకులు ఈ సభకు రానున్నారు. అదేవిధంగా సీపీయం కూడా రెండు ఎంపీ స్థానాలలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఉమ్మడం ఖమ్మం, ఉమ్మడి నల్గొండ జిల్లాలో సీపీయం పార్టీ కొంత మేరకు ప్రభావం ఉంది. భువనగిరి, నల్లగొండ లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలో మహబూబాబాద్, ఖమ్మం స్థానాల్లో పోటీ చేయాలా అనే విషయంపై ఆలోచన చేస్తుంది. కాంగ్రెస్‌తో నేటి వరకు పొత్తు అంశం ప్రస్తావన రాకపోవడంతో ఒంటరిగానే సీపీయం పోటీ చేస్తుందా అనే చర్చ పార్టీ శ్రేణుల్లో జరుగుతుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తే కాంగ్రెస్, సీపీయం పొత్తు విషయమై స్పష్టత రానుంది. సీపీఐ కూడా లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి ప్రయాణించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ పొత్తు కుదుర్చుకుని పనిచేసిన నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో సైతం పొత్తు కొనసాగే అవకాశాలు కల్పిస్తున్నారు. ఆయా పార్టీల నుండి పోటీ చేసేందుకు ఆశావాహులు టిక్కెట్లకు ధరఖాస్తులు చేసుకున్ననేపథ్యంలో జాబితాల ప్రకటనపై ఎదురుచూస్తున్నారు. టిక్కెట్లు ఖరారు కాగానే మరింత ఉత్సాహంతో ఎన్నికల కథన రంగంలోకి దూకనున్నారు.

# మాడ్గులపల్లిలో గంజాయి కాలకలం

మొదటి పేజీ తరువాయి

మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు ఒడిషా రాష్ట్రంలోని కేంద్రపార జిల్లా, టెంతోల్ ,గ్రామానికి చెందిన షేక్ మౌజామ్ అలీ గత కొంత కాలంగా మాడ్గులపల్లి మండల కేంద్రంలోని రాజు పేమస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో పనిచేస్తు న్నాడు. ఇతడు గంజాయి, గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్నడానే సమాచారం మేరకు మాడ్గులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్ తన సిబ్బందితో కలిసి రాజు పేమస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పై దాడి చేసి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను తనిఖీ చేయగా ఒక కవర్లో దాచి ఉంచిన 25 గ్రాముల గంజాయితో పాటు 676 గ్రాముల మూడు చార్మినార్ గోల్డ్ మునక్క పేరు గల గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు లభించాయి . ఇట్టి గంజాయి, గంజాయితో చేసిన చాక్లెట్లను ఒడిషా రాష్టానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తి నుంచి



తక్కువ డబ్బులకు కొనుగోలు చేసి మండలకేంద్రంలో అడిగిన యువ కులకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. అక్రమ గంజాయి విక్రయానికి పాల్పడిన నిందితుని పై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.

# అధికారంలో ఉన్నా లేకున్నా ఎప్పుడూ ప్రజా సంక్షేమమే లక్ష్యం

**- రాజ్యసభ ఎంపి బడుగుల లింగయ్యయాదవ్**

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ల క్ష్యంగా పని చేస్తామని రాజ్య సభ ఎంపి బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఉమ్మడి రాష్ట్రంలో పోరాడి సాధించిన సొంత రా ష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ఈప్రాంత ప్రజల మేలుకోసమే పని చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సాగర్ ఎడమకాలువ ఆయకట్టు రైతుల పంట పొలాలు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఖమ్మంకు పాలేరు నీటిని తరలించిన విధంగానే ఉమ్మడి నల్లగొండజిల్లాలో ఉన్న అన్ని చెరువులను, కుంటలను సాగర్ నీటితో నింపేవిధంగా నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతులపై నిజంగా ప్రేమ ఉంటే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మా ప్రభుత్వ హయాంలో సాగర్‌లో కృష్ణా జలాలు డెడ్ స్టోరేజ్‌లో ఉన్నా ఆయకట్టు రైతులను ఆదుకోవడానికి నీటిని విడుదల చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. సాగర్ ఆయకట్టుకు నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తుంటే కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ ప్రాజెక్ట్ పేరు చెపుతూ అవినీతి జరిగిందని ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. రైతు సంక్షేమం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నీటిని విడుదల చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. వేసవికాలం సమీపిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో మూగ జీవాలకు సైతం త్రాగు నీళ్లు దొరకని పరిస్థితి ఉందని వెంటనే నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని కోరారు. ఒకప్పుడు నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ కేంద్రంగా గర్జించిన ఉద్యమ పార్టీ మరోసారిఅధినేత, మాజీ సిఎం కెసిఆర్ నేతృత్వంలో రైతుల కోసం మరో ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. నల్లగొండలో పార్టీ అధినేత ఈనెల 13న



నిర్వహించే సభకు బిఆర్ఎస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే శానం పూడి సైదిరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ ప్రాంత అభివృద్ధి కోసమే ఈ ప్రాంత వాసిగా రాజకీయాలలోకి వచ్చానని, అభివృద్ధి చేస్తే సహకరిస్తాం అన్యాయం చేస్తే ఎదిరిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కృష్ణా జలాలపై ఉన్న హక్కులను కేంద్రం దగ్గర కాంగ్రెస్ ప్రభుత్వం తాకట్టు పెట్టే ప్రయత్నం అడ్డుకుంటామన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండునెలల్లో ఈప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులు అందరికీ తెలుసన్నారు. సాగర్ ఆయకట్టు రైతుల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధమన్నారు. మంగళవారం నల్లగొండలో జరిగే బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ జక్కుల వీరయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, నాయకులు బెల్లంకొండ అమర్, పచ్చిపాల ఉపేందర్, జయబాబు, దొడ్డా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశాలలో కార్మికుల అవస్థలు

మొదటి పేజీ తరువాయి

ప్రధానిమోదీ రెండు రోజులు గల్ఫ్ పర్యటిస్తున్న సందర్భంగా గల్ఫ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు. గల్ఫ్ వలస కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు ప్రత్యేక చట్టాలుఏర్పాటు చేసి వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. భారతప్రధానీ నరేంద్రమోడీ ఈనెల 13,14 రెండు రోజులు గల్ఫ్ దేశమైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని అబుదాబి పర్యటించనున్న సందర్భంగా గల్ఫ్ కార్మికుల కుటుంబాలు తమ సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని కోరుతున్నారు. గల్ఫ్ దేశాలలో 88 లక్షల మంది వలస కార్మికులు నివసిస్తున్నారని వారికి కేంద్ర ప్రభుత్వం సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గమ్యస్థాన గల్ఫ్ దేశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటూ స్వదేశానికి అత్యధిక విదేశీ మారక ద్రవ్యం పంపిస్తున్న ప్రవాస భారతీయ కార్మికుల సేవలను గుర్తించాలని కోరారు. సౌదీ అరేబియా, యూఏఈ, ఓమాన్, కువైట్, ఖతార్, బహరేన్ ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలోని ప్రవాస భారతీయ సంఘాల ప్రతినిధులతో జనవరి చివరి వారంలో దుబాయిలో సంప్రదింపులు సమావేశం నిర్వహించి గల్ఫ్ కార్మికుల కోసం భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, సామాజిక భద్రతా పథకాల గురించి చర్చించారు. భారత్ గల్ఫ్ దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక కార్మిక ఒప్పందాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వానికి కొన్ని సూచనలు, కోరికలతో కూడిన నివేదిక తయారుచేశారు. అహ్లాన్ మోడీ బహిరంగ సభ, బాప్స్ హిందూ దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా గల్ఫ్ ప్రాంతంలో పనిచేసే వలస కార్మికుల సంక్షేమానికి పథకాలు అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారు. ప్రవాసీ భారతీయ బీమా యోజన అనే రూ.10 లక్షల ప్రమాదభీమా పథకంలో సహజ మరణాన్ని చేర్చాలి. ఈసిఆర్, ఈసి ఎన్నార్ అనే రెండు రకాల పాస్‌పోర్టు దారులకు భీమా సౌకర్యం కల్పించాలి. రెండు రకాల పాస్‌పోర్టు వర్గీకరణను రద్దుచేసి ఒకే రకం పాస్‌పోర్టును ఇవ్వాలి. గల్ఫ్‌లోని భారతీయ వలస కార్మికులకు భీమా, పెన్షన్‌తో కూడిన సమగ్ర సామాజిక భద్రతా పథకాన్ని అమలు చేయాలి. వాపస్ వచ్చే వలసదారుల కోసం పునరేకీకరణ, పునరావాసం పథకాన్ని రూపొందించండి. ఎమిగ్రేషన్ యాక్టు 1983ని ఆధునీకరించాలి. ద్వైపాక్షిక కార్మిక ఒప్పందాలను క్రమం తప్పకుండా సమీక్షించడానికి గల్ఫ్ దేశాలతో సంయుక్త కమిటీలను ఏర్పాటు చేయాలి. గల్ఫ్ దేశాల కంపెనీ యాజమాన్యాల నుంచి ఉద్యోగ అనంతర ప్రయోజనాలు (ఎండ్ ఆఫ్ సర్వీస్ బెనిఫిట్స్) పొందేందుకు న్యాయ సహాయాన్ని అందించండి. విదేశాలకు ఉద్యోగం కోసం వెళ్లే వారందరికీ ముందస్తు ప్రయాణ అవగాహన శిక్షణ (ప్రీ డిపార్చర్ ఓరియంటేషన్ ట్రెనింగ్ ) పిడిఓటిని నిర్బంధంగా అమలు చేయాలి. విదేశీ మారకద్రవ్యం పంపేవారికి బంగ్లాదేశ్ ప్రభుత్వం లాగా రెండున్నర శాతం ప్రోత్సాహకం అందించాలి. భారత దేశం నుంచి విదేశాలకు వెళ్లే ప్రతి పౌరుడి వివరాలను భారతీయ విమానాశ్రయాల్లో రిజిస్ట్రేషన్ చేయాలి. అలాగే విదేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాల్లో కూడా రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలి. భారతదేశంలో చదువుకుంటున్న గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఆయా విద్యా సంస్థలలో రిజర్వేషన్ కోరుతూ అమలుచేయాలి. ప్రస్తుత ప్రభుత్వాలు అమలుచేస్తున్న సామాజిక సంక్షేమ పథకాలలో గల్ఫ్‌దేశాలలో నివసిస్తున్న కార్మికులు, గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చి గ్రామాలలో ఉన్నవారిని దూరం చేయొద్దని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గల్ఫ్‌కార్మికుల అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

## గిరిజన గురుకుల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన



**పెద్దవూర, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** రిక్రూట్‌మెంట్ కంటే ముందే పదోన్నతులు, బదిలీలు పూర్తి చేయాలని పెద్దవూర గిరిజన గురుకుల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన నిర్వహించారు. సోమవారం స్థానిక పెద్దవూర గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తమ కార్యాచరణ లోకల్ యూనిట్ ప్రెసిడెంట్ ఉపేందర్ ప్రకటించారు. 12వ తేదీన ఉపాధ్యాయులు తమ విధులలో పాల్గొంటూనే నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం, 13వ తేదీన అందరు ఉపాధ్యాయులు సామూహిక సెలవులు పెట్టి తమకు జరుగుతున్న అన్యాయాని న్ని ప్రజాభవన్‌కు వెళ్లి నియామక పత్రాలు నివేదించాలని కోరారు. తదుపరి కార్యాచరణను 13వ తేదీన ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్.సరిత, వెంకటరెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీలత, శ్రీధర్‌రెడ్డి, మాదవి, కరుణశ్రీ, లక్ష్మీచైతన్య, వినయ్‌కుమార్, లింగారెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

# ఛలో నల్లగొండను విజయవంతం చేయండి : మాజీ ఎమ్మెల్యేలు

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 12:** నేడు నిర్వహించే ఛలో నల్లగొండ కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యేలు జాజుల సురేందర్, నోముల భగత్‌లు పిలుపునిచ్చారు. సోమవారం హాలియాలోని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారుమాట్లాడుతూ నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాపాడితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 60రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వానికి అప్పచెప్పుతుందన్నారు. కెఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించ లేదు అని చెప్పానే శాసన సభలో కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మాణాలు ప్రవేశపెట్టడం అపార్టీ ధ్వంద వైఖరికినిదర్శనమన్నారు. ప్రాజెక్టులను అప్పగిస్తే భవిష్యత్‌లో 5 జిల్లాలు ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదేనీళ్ల కోసమని, రాష్ట్ర ప్రజల ప్రయోజనమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. నేడు జరిగే భారీ బహిరంగ సభకు పార్టీలకతీతంగా రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మండల పార్టీల



అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, జటావత్ రవినాయక్, తాటి సత్యపాల్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, సురభి రాంబాబు, శ్రీకర్‌నాయక్, శంకర్‌నాయక్, మల్లీఖార్జున్, యాదయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

**మునగాల ప్రభాతవార్త:** మునగాల మండల పరిధిలోని



ఆకుపాముల 65వ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న జియో పెట్రోల్ బంక్ వద్ద ఆదివారం రాత్రి 2 గంటల సమయంలో తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం చెందిన సంకినేటి మోహన్, వెంకట సత్యనారాయణ రాజు అతను భార్య దుర్గా నాగలక్ష్మి మనవడు నుండి హైదరాబాద్ వెళ్తున్నా టీఎస్ జీరో యుఈ 0929 గల అశోక్ లేలాండ్ వాహనం ఇంట్లో సామన్లు వేసుకొని హైదరాబాద్ దగ్గరలోని ఇబ్రహీంపట్నంకు వెళ్తుండగా మార్గమధ్యలో ముందు వెళ్తలన్న ఎపి 39 టీఎల్ 7578 గల వాహనాన్ని అతివేగంగా ఢీ కొట్టడంతో దుర్గా నాగలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరుకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తూ కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై బైరెడ్డి అంజిరెడ్డి తెలిపారు.

# అక్షయ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 12:** హాలియా మున్సిపాలిటీలోని అక్షయ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య మంత్రిగా వరుణ్‌సాయి బాధ్యతలను నిర్వర్తించగా ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులుగా, ఎమ్ఈవో, డీఈవో, కలెక్టర్, ఎమ్మెల్యే, విద్యాశాఖ మంత్రిగా లువురు విద్యార్థులు అలరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈఒక్క రోజులో తాము చాలా విషయాలు నేర్చుకున్నామని ఇలాంటి కార్య కమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పాఠశాల యజమాన్యానికి కృతజ్ఞ



తలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికి పాఠశాల యజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వహీద్, డైరెక్టర్ బిక్షపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ విద్యార్థినులకు కరాటేలో బంగారు పతకాలు

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**



వరంగల్ జిల్లా నర్సంపేట పద్మశాలి గార్డెన్‌లో జరిగిన షాను ఖాన్ జపాన్ నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్ పోటీలలో స్థానిక కిట్స్ మహిళా కళాశాల విద్యార్థినీలు బంగారు పథకాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ సోమవారం తెలిపారు. ఈ కరాటే పోటీలలో తమ కళాశాలకు చెందిన శైలజ అఖిల ధృతి ప్రథమ బహుమతిని, ప్రణీత పావనీలు ద్వితీయ బహుమతులను సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థినులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ, ఎక్డ మిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అక్డమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ఏవో కృష్ణారావు, కరాటే ట్రైనర్ మాధవి లత అభినందించారు.

# సిఐని శాలువాతో సన్మానించిన ధర్మ సమాజ పార్టీ నాయకులు

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**



ధర్మ సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జి మామిడి సైదయ్య (జగన్) నాగార్జునసాగర్ సిఐ బీసన్నను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు ప్రజా సమస్యలపై స్పందించి వారి సమస్యలను పరిష్కరిస్తూ భారత రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్‌పార్టీ సాగర్ టౌన్ ఇంచార్జి ఈశ్వర్, వివిధ మండలాల నాయకులు, సుమన్, బాలకృష్ణ, గోవర్ధన్, రవి, మహేష్, వెంకటేశ్వర్లు, సుధాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి, దంత వైద్య శిబిరం

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**



పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్యాణి డెంటల్ క్లినిక్ కోదాడ, శరత్ మ్యాక్సీ విజన్ ఖమ్మం వారి సౌజన్యంతో సోమవారం స్థానిక హుజుర్‌నగర్ రోడ్ నందు నిర్వహించిన ఉచిత మెగా కంటి, దంత వైద్య శిబిరంకు ప్రజల నుండి అనూహ్యస్పందన లభించింది. నాలుగు వందలమందికి పైగా ప్రజలు పాల్గొని పరీక్షించుకోవటం జరిగింది. పాల్గొన్నవారందరికీ ఉచితంగా పరీక్షలు, స్కానింగ్‌లు, మందులు అందివ్వటం జరిగింది. ఈ వైద్యశిబిరాన్ని డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ రామారావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంగవేటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కొండల్ రెడ్డి, మేకల వెంకటరావు, పైడిమర్రి రమేష్, వంగవేటి అంబరీష్, వెంపటి ప్రసాద్, వెంపటి రంజిత్‌కుమార్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్‌లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి : పంజాల సురేష్‌గౌడ్

**బీబీనగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీబీనగర్‌కు చెందిన సామాజిక వేత్త పంజాల సురేష్‌గౌడ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిమ్స్‌లో చిన్న చిన్న ఉద్యోగాలకు రూ.లక్షలు లంచం తీసుకుంటున్నారని ఆరోపించారు. స్వీపర్, వాచ్‌మెన్ ఉద్యోగాలు సైతం స్థానికులకు కేటాయించడం లేదన్నారు. ఎయిమ్స్ కోసం ఎన్నో ఉద్యమాలను నిర్వహించిన యువతకు ఉపాధి కల్పించడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎయిమ్స్‌లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన భక్తులు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మండలంలోని చిన్ననారాయణపురం సమపంలో కొండపై స్వయంభువుగా వెలసిన అతి పురాతన ముద్ద శంభులింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కొరకు నార్కట్‌పల్లి మాజీ వార్డు సభ్యులు మట్టిపల్లి పావని శ్రీనివాస్ దంపతులు రూ.10,116 విరాళం అందజేశారు. సోమవారం సందర్భంగా స్వామి వారికి పంచామృతాభి షకములు, ప్రత్యేక పూజార్చనలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు.కార్యక్రమంలో ఆలయ ప్రధానార్యకులు అందోజు నరసింహ చార్యులు, అభివృద్ధి కమిటి సభ్యులు సిగ విష్ణు, వేముల సత్తయ్య, కుందూరు మోహన్ రెడ్డి, బైరోజు సైదాచారి మరియు భక్తులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ నూతన ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించిన శేఖర్‌రెడ్డి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారిగా వి.శేఖర్‌రెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. యాదాద్రి భువనగిరిలో ఎస్‌డిసి యూనిట్ -1లో పనిచేసిన శేఖర్‌రెడ్డి బదిలీపై చౌటుప్పల్‌కు వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ ఆర్డిఓగా పనిచేసిన



జగన్నాథరావు బదిలీపై ఎస్‌డిసి(ఎల్ఎ) యూనిట్-2కు బదిలీ అయ్యారు. కాగా నూతన ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించిన శేఖర్‌రెడ్డిని రెవిన్యూ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్, బాణాల రాంరెడ్డి, రాజేష్, డివిజన్‌లోని పలువురు తహశీల్దార్లు, డిటిలు, ఉద్యోగులు తదితరులున్నారు.

# మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి: ఎస్ఐ అంజిరెడ్డి

## -స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరణ

*మునగాల ప్రభాతవార్త:*



మండల వ్యాప్తంగా ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలోని అర్వపల్లి ఎస్ఐగా విధులు నిర్వహించిన అంజిరెడ్డి సాధారణ బదిలీల్లో భాగంగా మునగాల ఎస్ఐగా నియామకమై సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు నూతన ఎస్ఐగా వారు స్థానిక ఎస్ఐ లోకేష్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై అంజిరెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తెలంగాణ పోలీస్ తీసుకుంటున్న అన్ని రకాల కార్యక్రమాలని మండల ప్రజలకు తెలియజేస్తూ శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందిస్తానని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రతివారికి సంపూర్ణ న్యాయం చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు అనునిత్యం పాటుపడతానని వారన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ఘర్షణలకు దాడులకు సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని, గంజాయి వాడకం, మత్తు పదార్థాల అక్రమ రవాణా, మద్యం సేవించి వాహనాలు నడపడం, మహిళల పట్ల దురుసు ప్రవర్తన, విద్యార్థినీల ర్యాగింగ్ ఇవిటీజింగ్ వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని వార న్నారు. నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అంజిరెడ్డికి స్థానిక ఎస్ఐ లోకేష్, స్థానిక పోలీస్ సిబ్బంది స్వాగతం పలకగా గత 15 నెలలుగా మునగాల ఎస్ఐగా పనిచేస్తూ సూర్యాపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్తున్న ఎస్సై లోకేష్‌కు, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ అంజిరెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా వీడుకోలు పలికారు.

# కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*

కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రంగా థియేటర్ చౌరస్తా వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పీసీసీ రాష్ట్ర డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ నీటి వనరులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌తో అక్రమ ఒప్పందం పెట్టుకొని శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా పోతిరెడ్డిపాడుకి నీళ్ల తీసుకుపోయే ఒప్పందాన్ని చేసుకొని శ్రీశైలంలో ఉన్నటువంటి నీటిని జగన్ ప్రభుత్వం తీసుకెళ్లింది అన్నారు. ఆ కారణం చేత నాగార్జున సాగర్‌కి నీళ్ల రాక మన వాటా మనకు రాక తెలంగాణ ప్రజలందరికీ పూరి అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అశోక్, కిసాన్ సెల్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి బసవయ్య, ఎస్.కే.బైజాన్, ముత్తినేని కోటేశ్వరరావు, షేక్ ముస్తఫా, కాసర్ల శ్రీనివాసరావు, సోషల్ మీడియా జిల్లేపల్లి గోపిచంద్, డేగ శ్రీధర్, రజనీకాంత్, షేక్ అలీ, రవి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సేవ చేయడం దేవుడిచ్చినం వరం

*నడిగూడెం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :*



సర్పంచ్‌ల పదవి కాలం ఫిబ్రవరి 1తో ముగియడంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలంలోని 15 మంది తాజా మాజీ సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ యాతాకుల జ్యోతిమధుబాబు మాట్లాడుతూ .. ప్రజలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరం అని అన్నారు. ఐదు సంవత్సరాల పాటు గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు సేవలందించారని అన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో అహర్నిశలు కృషి చేసారని అన్నారు. గ్రామాల అభివృద్ధికి తోడ్పడిన సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ పూలమాలలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.వెంకటరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పాలడుగు ప్రసాద్, ఎంపీటీసీలు గుండు శ్రీనివాస్, గార్లపాటి మాలతి శ్రీనివాస్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, సర్పంచ్‌లు పగడాల పద్మ, ప్రభాకర్‌రెడ్డి, మానస నర్సింహారావు, నాగలక్ష్మి, మల్లేష్‌యాదవ్, రమేష్, ప్రసాద్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# కృష్ణా జలాల అప్పగింత పాపం కాంగ్రెస్‌దే

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



సాగర్ ఎడమ కాలువ పంటలను ఎండబెట్టి కృష్ణ జలాల పంపిణీని కేంద్రానికి అప్పగించిన పాపం కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదేనని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగు లింగయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేసీఆర్ బీడు భూములను సస్య శ్యామలం చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పంట భూములను బీడు భూములుగా మారుస్తుందని ఎద్దేవా చేశారు. నల్గొండ లో మంగళవారం జరగనున్న ఉద్యమనేత కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా యువజన నాయకులు బెజవాడ శ్రవణ్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యంగా కర్ణ ఫౌండేషన్

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*




సామాజిక సేవ లక్ష్యంగా కర్ణ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉమ్మడి అనంత చక్రవర్తి డాక్టర్ భరత్ చంద్ర భరత్ రెడ్డి, మేఘనాథ్ రెడ్డిలు తెలిపారు. సోమవారం స్థానిక ఐఏఎస్ ప్రకాష్‌రావు కాలనీలో కర్ణ ఫౌండేషన్‌కు సంబంధించి పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో వివిధ రకాలుగా ఇబ్బందులు పడుతున్న వారికి సేవా అందించడమే లక్ష్యంగా ఫౌండేషన్‌ను స్థాపించా మన్నారు. ఫౌండేషన్ ప్రారంభోత్సవ సందర్భంగా ఆకలితో ఉన్న వారికి ఉచిత అల్పాహారాన్ని అందించే పథకాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గుగంటి నిఖిల్, చల్లా అఖిల్, నవీన్, వంగవీటి ప్రశాంత్, భరత్, షారుక్, ఆదిత్య, నాగరాజు, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.




# నడిగూడెం ఎస్సైగా అజయ్‌కుమార్

*నడిగూడెం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :*



నడిగూడెం పోలీసు స్టేషన్ ఎస్సైగా జీ.అజయ్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. నల్లగొండ జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న ఆయన బదిలీపై నడిగూడెం ఎస్సైగా వచ్చారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై ఎం.ఏడుకొండలు తుంగతుర్తి పోలీసు స్టేషన్‌కు బదిలీపై వెళ్ళారు. బాధ్యతలు చేపట్టగానే ఎస్సైను ఏఎస్సై జగన్నాధం, హెచ్‌కానిస్టేబుల్ అప్పారావు, పోలీసు సిబ్బంది ప్రసాద్, నరేష్, రామారావు, తదితరులు అభినందనలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని అన్నారు.

# అనంతగిరి మండల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నవీన్ కుమార్

*అనంతగిరి ప్రభాతవార్త:*




తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖల మార్పులలో భాగంగా అనంతగిరి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా నవీన్ కుమార్ పదవి బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా నన్నారు. మండలంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహ కరించాలన్నారు.

# సామాజిక మాధ్యమల వాడకంపై విద్యార్థులు జాగ్రత్త వహించాలి: ఎస్సై లోకేష్

## -బదిలీపై వెళ్తున్న ఎస్ఐ లోకేష్‌ని ఘనంగా సన్మానించిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

*మునగాల ప్రభాతవార్త:*



నేటి శాస్త్ర సాంకేతిక సమాజంలో సామాజిక మాధ్యమాల వాడకంలో పాఠశాల విద్యార్థులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వీలైనంత వరకు సామాజిక మాధ్యమాల వాడకానికి దూరంగా ఉండటం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని ఎస్ఐ లోకేష్ అన్నారు. మునగాల ఎస్సైగా గత సంవత్సరకాలంగా పనిచేస్తూ సూర్యపేట వన్ టౌన్ ఎస్ఐగా బదిలీ అయి వెళ్తున్న స్థానిక ఎస్ఐ లోకేష్‌ను సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వీడ్కోలు సభ నిర్వహించారు.ఘన పూలా మాల, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు సీతారామరాజు, పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఒరుగంటి రవి, పాఠశాల ఉపాధ్యాయులు జాఫర్, నారాయణ రెడ్డి, ఫాతిమా బేగం, గోవర్ధన్, జ్యోతి, నాగమణి, విద్యా భవాని, ఉషారాణి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చుకోవటానికి కృష్ణ జలాలతో రాజకీయం చేస్తున్న కెసిఆర్ - జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవటానికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృష్ణ జలాలతో రాజకీయం చేస్తున్నాడని జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజుతోకలిసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు కాళేశ్వరం ప్రాజెక్టుపేరుపైన వందల కోట్ల అవినీతి చేశారని వారు చేసిన అవినీతిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ముందు ఉంచుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోజరిగి అవినీతిని ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు చూపించటానికి మేడిగడ్డకు ఈనెల 13న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తుంటే దానిని కప్పిపుచ్చటానికి కృష్ణ జలాల రాజకీయం చేస్తున్నాడని కృష్ణ జలాల వినియోగంలో దొంగే దొంగాఅన్నట్లుగా కెసిఆర్ ప్రవర్తన ఉందన్నారు. కృష్ణ జలాలతో సెంటిమెంట్‌ను రగిల్చటానికి కెసిఆర్ చేస్తున్న ఎత్తుగడలు పనిచేయవన్నారు. ప్రజలు ఓట్లు వేసి అసెంబ్లీ కి పంపిస్తే అసెంబ్లీకి వెళ్లకుండా నల్లగొండ సభపేరుతో రాజకీయాలు చేయటం సిగ్గుచేటన్నారు. ప్రజల కోసం ఎంతదూరమైన కొట్లాడటానికి ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని నిజాయితీతో నిబద్ధతతో తెలంగాణ హక్కుల రక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 24గంటలు పనిచేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు



చైతన్య వంతులని కెఆర్ గారడి మాటలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్, నాయకులు ఆడెపు రమేష్, సాగి శ్రీధర్‌రావు, లింగాల కుమార్, ఎంపిటిసి శివశంకర్, మంథని మున్సిపల్ బిసి సెల్ అధ్యక్షుడు బండారి ప్రసాద్, చొప్పరి శేఖర్, బాద్రపు శంకర్, కుక్క రవి, జంగిలి కుమార్, ఇనుగంటి రామ్మోహన్‌రావుతో పాలు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు శాలువతో సన్మానించారు.

# వీధి కుక్కలను చంపారని విచారణ నివేధిక పైన తిరిగి విచారణ

-సంఘటన స్థలంలో ఎలాంటి ఆధారాలు లభించలేవు

- సంపూర్ణ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తాము

-దేవరకొండ డివిజనల్ పంచాయతీ అధికారి నర్సింగ్‌రావు



**పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** మండలంలోని అక్కంపల్లి గ్రామపంచాయతీలో వీధి కుక్కలను సామూహికంగా చంపడంపై మండల పంచాయతీ అధికారి సరియైన నివేదికను సమర్పించలేదని వచ్చిన ఆరోపణలపై జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు సోమవారం నాడు దేవరకొండ డివిజనల్ పంచాయతీ అధికారి నర్సింగ్‌రావు తిరిగి విచారణ వివరించారు,అక్కంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పంపించిన నివేధికపై వచ్చిన ఆరోపణలపై ప్రజల సమక్షంలో విచారణ చేసి అనంతరం సంఘటన స్థలాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో విచారణ చేయడంతో పాటు సంఘటన స్థలంలో కుక్కలను చంపిన కళేభరాలకు సంబందించిన ఎలాంటి ఆధారాలు లభించలేదని ఆయన తెలిపారు,పూర్తిస్థాయి నివేది కను జిల్లా ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎంపివో మోహన్‌రెడ్డి,మాజీ సర్పంజీ కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాంచందర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై

వెల్గటూర్,ప్రభాతవార్త :



వెల్గటూర్ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా రాపల్లి ఉమా సాగర్ సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. వెల్గటూర్ ఎస్సైగా విధులు నిర్వ హిస్తున్న కొక్కుల శ్వేత కోరుట్ల-2 పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కావడంతో ఇబ్రహీం పట్నంలో విధులు నిర్వ హిస్తున్న ఎస్సై రాపల్లి ఉమాసాగర్ వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై ఉమా సాగర్ మాట్లాడుతూ మండల శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, మండలంలో ఎక్కడైనా అసాంఘీక కార్యకలాపాలు జరుగుతుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

# సేవా రత్న నేషనల్ అవార్డు అందుకున్న చుక్క గంగారెడ్డి

ఉద్యమాల జర్నలిస్టుకు గొప్ప గుర్తింపు

బుగ్గారం,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి సేవా రత్న నేషనల్ అవార్డు 2024ను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో ఫిబ్రవరీ 11 ఆదివారం సాయంత్రం జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 7వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ,జాతీయ ప్రధాన కార్యదర్శి డా. యు. సుబ్రమనియన్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యంయం గౌతమ్‌ల చేతుల మీదుగా చుక్క గంగారెడ్డికి సేవారత్న నేషనల్ అవార్డును అందజేశారు. ప్రముఖ సీని,గేయ రచయిత,ప్రజాకవి,గాయకుడు మిట్టపల్లి సురేందర్,బహుజన సాహిత్య అకాడమీ సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ జి. విష్ణువర్ధన్,కమిటీ సభ్యులు యంయం గౌతమ్,బాడె వెంకటేశం, తాటికంటి అయిలయ్య, వంగ కుమారస్వామి, వై. రవీంద్రప్రసాద్, ముక్కెర సంపత్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు రాధాకృష్ణ ఒక ప్రకటనలో వెల్లడించారు.

# అంగన్‌వాడీ చిన్నారులకు కుర్చీలను అందజేసిన నేతాజీ యూత్ సభ్యులు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ముత్యంపేటలోని అంగన్‌వాడీ రెండవ కేంద్రంలో చిన్నారులకు సౌకర్యవంతంగా ఉండే 15 చిన్న కుర్చీలను గ్రామానికి చెందిన నేతాజీ యూత్ క్లబ్ సభ్యులు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పవిత్ర, టీచర్ గంగా, నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షులు హరీష్, ఉపాధ్యక్షులు అభిషేక్, సభ్యులు చక్రధర్, అభినయ్ పాల్గొన్నారు.

# మల్యాల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ రహీం

మల్యాల, ప్రభాత వార్త:




ఇటీవల జగిత్యాల జిల్లాలో భారీ ఎత్తున ఎస్ఐ ల బదిలీలు జరుగగా అందులో మల్యాల ఎస్ఐ - 1 తీగల అశోక్ కూడా బదిలీ అయ్యారు. కాగా ఆయన స్థానంలో అబ్దుల్ రహీం ను మల్యాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలబడ్డాయి. ఈ మేరకు సోమవారం మల్యాల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా అబ్దుల్ రహీం బాధ్యతలను చేపట్టారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారంతో కృషి చేస్తానని అన్నారు.

# వైభవంగా మార్కాండేయ జయంతి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి క్షేత్రంలోని మార్కండేయ దేవాలయంలో సోమవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి మహా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ఇట్టికార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,ఎఎంసి చైర్మన్ రాజేశ్,పద్మశాలి సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు నక్క రాజేందర్,ప్రధాన కార్యదర్శి కొంక వరప్రసాద్, ఉపాధ్యాక్షులు,వేముల నరేష్,గాజుల గణేష్,పద్మశాలి సంఘం నాయకులు చంద్రయ్య,కొంక రామచందర్,ప్రభాకర్,వేముల శంకర్, వేముల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ పరిధి రాంనగర్ లో సామవారం భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి వారి సోదరుడు వెంకటేశం మనవడు ధార్విక్ మొదటి పుట్టినరోజు సందర్భంగా స్వామి వారి మనమని చేతులమీదుగా పేదలకు 20 మందికి బిర్యాని ప్యాకెట్స్ పంపిణీ చేశారు. తన మనవని పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు ఒక పూట అన్నం పెట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ధార్విక్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు.



# కేంద్ర బిజెపి కార్పోరేట్ ,మత తత్వ విధానాన్ని ప్రతిఘటిద్దాం

..గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

... సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య

...మున్సిపల్ కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేత



***దేవరకొండ,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:***

కేంద్ర బిజెపి కార్పోరేట్ ,మత తత్వ విధానాన్ని ప్రజలు,కార్మిక వర్గాలు ప్రతిఘటించాలని,ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌ను విజయ వంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కార్మికులతో కలిసి సమ్మె నోటీస్ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చెల్లిస్తామని,అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ప్లేస్ 60 శాతం ఉండేలా చట్టబద్ధత కల్పిస్తా మని హామి ఇచ్చిన బిజెపి ప్రభుత్వ నిలబెట్టుకోలేక పోయిందన్నారు. అంతే కాకుండా ఒకే సారి రుణమాఫి చేయాలని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని సుదీర్ఘ కాలంగా సంయుక్త కిసాన్ మోర్చా చేస్తున్న డిమాండ్‌లను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.కార్పోరేట్‌కు అనుకూల విధానాలను తీసుకువస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను, మత తత్వ విధానాలను అవలంభిస్తూందని అన్నారు.తమకు వ్యతిరేకంగా గొంతెత్తిన ఉధ్యమ కారులను అణచి వేస్తూ సిబిఐ ఈడి ,ఐటి సంస్థలను తమ జేబు సంస్థలుగా ఉపయోగించు కుంటుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పొట్ట తారమ్మ, కొత్తపెల్లి జంగయ్య, అంకురి మల్లమ్మ,ఏసోబు, పొట్ట రత్నమ్మ, ఒస్కుల వెంటమ్మ, పొట్ట అరవింద్, చిత్రం మల్లమ్మ,బక్కయ్య,అందుగుల రాజ్యలక్ష్మి, మాతంగి రాణమ్మ,అంకురి వెంకటమ్మ, పొట్ట దుర్గమ్మ,ముత్యాలు, మరియమ్మ, జయమ్మ, ఈదమ్మ, అంజమ్మ, కలమ్మ,తదితరులు పాల్గొన్నారు




# చందంపేట ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సతీష్

***చందంపేట,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:***



నల్లగొండ జిల్లాలో ఎస్ఐల బదిలీలల్లో భాగంగా చందంపేట పోలీస్ స్టేషన్‌కు శాలి గౌరారంలో విధులు నిర్వహిస్తున్నయు. సతీష్ బదిలీ కాగా ,ఆది వారం రాత్రి ఆయన చందంపేట ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ మండలంలోని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు పోలీసులకు సహకరించాలని కోరారు. చందంపేట మండలంలో ఎక్కడ కూడా అనుమతి లేనిది ధర్నాలు,రాస్తారోకోలు చేయడానికి వీలు లేదని,ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని,శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. చందంపేట మండలంలో పని చేస్తున్న ఎస్ఐ క్రాంతి బదిలీపై నల్లగొండ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.

# అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతి ఉత్సవాలు

***నాంపల్లి,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:***



అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతి ఉత్సవాలలో భాగంగా నాంపల్లి మండలం ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులకు అంబేద్కర్‌కు సంబందించిన పలు విషయాలపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గ్యార గోపాల్‌లు మాట్లాడుతూ జాతీయ దళిత మోర్చా పిలుపుమేరకు ఈ నెల 7వ తేదీన స్వర్గీయ అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతిని పురస్కరించుకుని చాత్రవాస్ సంపర్క్ అభియాన్ నిర్వహించాలని 7వ తేదీ నుండి 14వ తేదీ వరకు జిల్లాలో ఉన్న అన్ని షెడ్యూల్ కులాల హాస్టల్స్‌ను సందర్శించి అంబేద్కర్‌కు సంబందించిన స్మృతి చిహ్నాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసిన విషయాలు, అదేవిదంగా దళితులకు కేంద్రం ప్రభుత్వంలో తగిన మంత్రి పదవులు, గవర్నర్లు, రాజ్యసభ సభ్యులుగా ఎంపిక చేయడం తదితర విషయాలను విద్యార్థులతో చర్చించి వారికి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. హాస్టల్స్‌లో వసతి సౌకర్యాల లోపాలు, సమస్యల గురించి తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోగుల వెంకట్‌రెడ్డి, చిరుమామిళ్ల గిరిబాబు, ప్రధాన కార్యదర్శి సింగారం గిరి, బిజెవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శి కమిశెట్టి శ్రీనివాస్, పంగ ఈశ్వర్, కుందారపు లక్ష్మయ్య, విద్యార్థులు,పాల్గొన్నారు.

# చలో నల్లగొండ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

..యసాని రాజవర్థన్‌రెడ్డి

***చందంపేట,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:***



కృష్ణా నది ప్రాజెక్టులు,నదీ జలాల హక్కుల పరిరక్షణకై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పిలుపు మేరకు నేడు మంగళవారం రోజు మద్యాహ్నం 2 గంటలకు నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు యసాని రాజవర్థన్‌రెడ్డి కోరారు.చండంపేట మండల, గ్రామ స్థాయి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు ప్రజా ప్రతినిధులు ,మాజి సర్పంచులు, ఎంపిటిసిలు అందరూ పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రేరణ

***నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త***




మహాత్మాగాంధి యునివర్సిటీ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యునిట్ 2,3,4 వాలంటీర్లకు సోమవారం యునివర్సిటీ ఆవరణలో ఇండక్షన్ ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భాగంగా విశిష్ట అతిధిగా పాల్గొన్న డా॥మద్దిలేటి ప్రోగ్రాం కోఆర్డినేటర్ , వాలంటీర్లను ఉద్దేశించి ఎన్ఎస్ఎస్ యొక్క ఆవశ్యకత, ప్రయోజనాలను తెలియజేసి తమ అనుభవాలను వారితో పంచుకున్నారు.అనంతరం నూతనంగా ఏర్పడిన మూడు యునిట్ల ప్రోగ్రాం ఆఫీసర్లను విద్యార్థులకు పరిచయం చేశారు.కార్యక్రమంలో డా॥కె.ప్రేమ్ సాగర్, జి.సుధాకర్, పి.శ్రీను, వీరస్వామి,డా॥రూప, ప్రతిభ, మహతి తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వ్యక్తి కనబడుటలేదు

***నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త***



సిద్దిపేట జిల్లా మర్కూక్ గ్రామానికి చెందిన దండు సత్తయ్య వయసు 65 సం॥ గత కొంత కాలం నుండి మతిస్థిమితం కోల్పోయి అనారోగ్యంతో బాధపడుతున్నారని ఆయన రెండు రోజులుగా కనబడుటలేదని, ఆచూకీ తెలిసిన వారు సమాచారాన్ని అందించాలని స్థానిక ఎస్సై అంతి రెడ్డి కోరారు.పోలీసులు అందించిన వివరాల ప్రకారం సత్తయ్య ఆరోగ్యం మెరుగు కావడానికి చెర్వుగట్టులోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా ఈ నెల 10వ తేదీన నిద్ర చేయడానికి తన కుటుంబ సభ్యులతో వచ్చి అక్కడే నిద్రించగా ఉదయం అందరూ లేచి చూసేసరికి సత్తయ్య లేడని, చుట్టుప్రక్కల వారితో అడిగినా అతని ఆచూకీ తెలియకపోవడంతో నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో గుట్టలలో సమ్మక్క సారలమ్మల ప్రాణ ప్రతిష్ట

–యాదాద్రి మేడారం చల్లూరులో మొదలైన అతి ముఖ్య ఘట్టం

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం చల్లురు గ్రామ సమీపంలో యాదాద్రి మేడారం జాతర సమ్మక, సారలమ్మ, వన దేవతల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తొలిసారి జాతర ప్రారంభమవుతున్న సందర్భంగా పూర్తిగా సంబంధిత పూజారులచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జెండా ఆవిష్కరణలు పూరగుట్ట పడమటి గుట్టలపై ఏర్పాటు చేసిన అనంతరం ఊర గుట్ట(చిలకల గుట్ట వద్ద) దగ్గరా పండుగ పూజారిచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమములో గ్రామ పెద్దలు, ప్రజలు, ఆలయ పూజారులు పాల్గొన్నారు. డప్పు చప్పులు శివసత్తులతో ఊరేగింపుగా కార్యక్రమం కొనసాగింది. దీంతో చల్లూరు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. మొక్కులు చెల్లించుకునేందుకు యాదాద్రి మేడారం చల్లూరుకు రావాలని, ఏలాంటి ఇబ్బందులు కలగకుండా , డబ్బు ఖర్చులు లేకుండా భక్తులు అమ్మవార్ల దర్శనం చేసుకోవచ్చని నిర్వాహకులు చెప్పారు.



# చలో నల్లగొండ

..బిఆర్ఎస్ జిల్లా నాయకులు

చెరుకు లింగం గౌడ్

***మర్రిగూడ,12ప్రభాతవార్త,ప్రభాతవార్త:***



మంగళవారం జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డునందు జరగబోయే కృష్ణా జలాల(కెఆర్ఎంబి)కి అప్పగించడంపై వాస్తవాలను రాష్ట్ర ఆయకట్టు ప్రాంత ప్రజలకు వివరించడమే టార్గెట్‌గా, కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కుల సాధన లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత,మాజి సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో జగబోయే బిఆర్ఎస్ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు నల్లగొండకు తరలి వచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

***సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త***

సంస్థాన్‌నారాయణపురం మండలం కడీలబావితండా, తుంబావితండా, వెంకంబావితండాల్లో ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, నోడల్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, నాయకులు ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి, మల్లేపల్లి ప్రముఖ్‌రెడ్డి, సబావత్ గోవర్ధన్, కురిమిద్దె గోపాల్, బాలు, జగన్, కవిత, కరంటోతు శ్రీను, రాజు, కృష్ణ, చంద్రారెడ్డి, రమేష్, రవి, రమేష్, జగన్, భాస్కర్, రాంకోటి తదితరులున్నారు.



## పద్మశాలి ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

పద్మశాలీయుల ఆరాధ్య దైవం మార్కండేయ జయంతి సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై సన్మానం పొంది, విశిష్ట సేవలకు ప్రశంసా పత్రాలను అందుకున పలు శాఖలు, సంస్థలలో పని చేస్తున్న పద్మశాలి ఉద్యోగులను తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్యఆ ధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఆడేపు శారద నిలయంలో సింగరేణి ఉత్తమ ఉద్యోగి ఈగ చంద్రయ్య మల్లేశ్వరీ దంపతులను, ఎఎస్ఐ ఆడేపు శారద సతీష్ దంపతులను, రామగుండం ఎన్టీపీసీ సబ్ ఇంజనీర్ కొలిపాక నగేష్‌ను, సబ్ ఆఫీసర్ బండి శ్రీనివాస్‌ను, ఆర్టీసీ బస్సు డ్రైవర్ బండి శ్రీనివాస్‌ను, ఎన్టీపీసీలో పదవీ విరమణ పొందిన ప్రాథమిక సభ్యులు తాటికొండ శంకర్‌ను చేనేత ఖాదీ కండువా కప్పి, మార్కండేయ దైవం ఫొటో జ్ఞాపికతోపటు సన్మాన పత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం అధ్యక్షులు సారయ్య



మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ పద్మశలి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, కోశాధికారి కొలిపాక నగేష్, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్, ఆడేపు శారద, సహాయ కార్యదర్శి కన్నం తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుడిమల్ల సత్యనారాయణ, తాటిపాముల దత్తాద్రి, బొద్దుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు బండి శ్రీనివాస్, గట్టు రమేష్, ప్రాథమిక సభ్యులు తాటికొండ శంకర్, శివ, రామకృష్ణ, కెఎస్.వాసు, స్వప్న, దీప్తి, రీషిత తదితరులున్నారు.

## బొగ్గు గని కార్మికుల భవిష్య నిధి కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.




అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ ఆధ్వర్యంలో సిఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం రాంచీలో మహాధర్నా నిర్వహించారు. అనంతరం బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జి, సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డు సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సిఎంపిఎఫ్‌లో జరిగిన 900 కోట్ల కుంభ కోణం గురించి సిబిఐ ద్వారా జరిపించాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనికార్మికుల భవిష్య నిధి భద్రంగా ఉంచుకోవడం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, పరిశ్రమలలో భవిష్య నిధిని దేశంలో ప్రతి కార్మికునికి భరోసాగా ఉండే భవిష్య నిధిపై కుంభ కోణాలకు పాల్పడిన అధికారులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు.

## మూడపల్లిలో శ్రమదానం

చందుర్తి, ప్రభాతవార్త.



ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో సోమవారం శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి దుర్గ రాజు ఆధ్వర్యంలో గ్రామంలో వీధులను శుభ్రం చేశారు. వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందితో గ్రామంలో వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

– మండల అభివృద్ధిలో ఎంపిడిఓ పాత్ర కీలకం

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, జడ్పీటిసి నాగం కుమార్‌లు అన్నారు. చందుర్తి ఎంపిడిఓ రవీందర్ బదిలీపై జగిత్యాల జిల్లాకు వెళ్లగా, చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు, పదవీ విరమణలు సహజమేనని అన్నారు. ఎంపిడిఓ రవీందర్ వృత్తిలో ప్రభుత్వ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి మెలిసి ఉండేవారని గుర్తు చేశారు. నాలుగున్నర సంవత్సరాల పాటు మండల అభివృద్ధికి ఎంపిడిఓ రవీందర్ ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిఓ ప్రదీప్, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఎపిఓ రాజయ్య, వైస్ ఎంపిపి అబ్రహ్మాం, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య, నాయకులు పులి సత్యం, పోతరాజు నగేష్, దేవస్వామితోపాటు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముత్తారం తహశీల్దార్‌గా పి.సుమన్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల తహశీల్దార్‌గా పి.సుమన్ నియమిస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన బండి రాజేశ్వరీని కలెక్టరేట్ ఇ సెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. ఆమె స్థానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి ముత్తారం తహశీల్దార్‌గా పి.సుమన్‌ను నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, త్వరలో నూతన తహశీల్దార్ బాధ్యతలు చేపట్టనున్నారు.

## బదిలీపై వెళ్తున్న ముత్తారం ఎంపిడిఓ ఘన సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల ఎంపిడిఓ విధులు నిర్వహిస్తున్న కలికోట శ్రీనివాస్ రాజన్నసిరిసిల్ల జిల్లాకు ఇటీవల బదిలీ అయ్యాయి. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య అధ్యక్షతన వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్‌ను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సత్కరించారు. మండలంలో ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీటిసి చెలుకల స్వర్ణలత అశోక్, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్, ఎంపిఓ బైరి వేణుమాదవ్, కారోబార్లు జక్కుల మల్లికార్జున్, ఎన్‌రెడ్డి సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ తదితరులున్నారు.

## మెగాస్టార్ చిరంజీవిని కలిసిన చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మెగాస్టార్ చిరంజీవికి దేశ ద్వితీయ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ రావడం పట్ల ఆయన అభిమాని, పెద్దపల్లి జిల్లాకు చెందిన చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల విద్యా సాగర్ రావు సోమవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యా సాగర్ రావు మాట్లాడుతూ సినీ హిరోగా ఇప్పటికే అనేక అవార్డులను అందుకున్న చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు రావడం అభిమానులకు నిజంగా గొప్ప విషయమని సంతోషం వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవం నాడు మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం ప్రకటించిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. చిరంజీవినికలిసిన వారిలో యువత నాయకులు సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్, కడమంచి శివ, తాళ్ల కల్యాణ్ తదితరులున్నారు.

## కొండూరికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రజాప్రతినిధులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



నేషనల్ కో ఆపరేటీవ్ డెవలప్‌మెంట్ కౌన్సెల్, బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ గవర్నింగ్ కౌన్సెల్ మెంబర్‌గా నాఫ్స కాబ్, టెస్కాల్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు నామినేట్ అయిన సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులటు పుష్ప గుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, ఫోరం కన్వీనర్ టి.కిషన్ రెడ్డి, సిరిసిల్ల ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఎల్లారెడ్డిపేట అధ్యక్షులు కృష్ణా రెడ్డి, అధ్యక్షులు బండ నర్సయ్య, పెద్దూర్ సొసైటీ అధ్యక్షులు జిల కిషన్, రమణా రావు తదితరులున్నారు.

## ఎంపిడిఓ రమాదేవికి సన్మానం



**ముస్తాబాద్, ప్రభాతవార్త.** ముస్తాబాద్ మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో ఎంపిడిఓ రమా దేవిని గూడూరు మాజీ సర్పంచ్ చాకలి రమేష్ సన్మానించారు. జగిత్యాల జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా భారత దేశ మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రి బాయి పూలే చిత్ర పటాన్ని ఎంపిడిఓ రమాదేవికి అందజేశారు. మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షిస్తూ సన్మానించి, సత్కరించడం జరిగిందని సర్పంచ్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెక్కపల్లి శ్రీనివాస్, శ్రావణ్, దేవరాజు, అంజయ్య తదితరులున్నారు.

# జిల్లా ప్రజలను మోసగించేందుకు కెసిఆర్ సభ పెడుతుండు

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: జిల్లా ప్రజలను మరోసారి మోసం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పట్టణంలో ఈనెల 13వ తేదిన నల్లగొండ పట్టణంలో బహిరంగ సభ పెడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి విమర్శించారు. సోమవారం రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగునీరు కోసం 2008లో 600కోట్లతో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి చొరవతో మంత్రి కోమటిరెడ్డి వెంకటిరెడ్డి ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గం ప్రారంభించారని 90శాతం పూర్తయిన గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎస్ఎల్‌బిసికి నిదులు కేటాయించకుండా మీనవేశాలు లెక్కించారని విమర్శించారు. ఎక్కడ కోమటిరెడ్డి వెంకటిరెడ్డి పేరు వస్తదో అని దాన్ని నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేది ఉదయం 10 గంటలకు గడియారం సెంటర్‌లో మాజీ సిఎం కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎల్ఈడి ద్వారా ప్రజలకు రైతులకు వివరిస్తామని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తది. 100 రోజుల్లో 6 గ్యారెంటీలని అమలు చేస్తామని ఇప్పటికే 2 గ్యారెంటీలు అమలు చేశామని మరొక రెండు ఈ నెలలో అమలు చేస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నల్లగొండలో సభ ఎందుకు పెడుతున్నారో వారికే అర్థం కావట్లేదని పేర్కొన్నారు. కృష్ణా నది నుండి ఆంధ్రప్రదేశ్ వారికి నీటిని ఇచ్చింది కెసిఆర్ అందరికి తెలుసని చెప్పారు. జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య మాట్లాడుతూ జిల్లా ప్రాజెక్టును కుర్చి వేసుకొని అభివృద్ధి చేస్తా అని చెప్పి నల్లగొండని ఆగం



చేసి మళ్ళీ ఏ మొఖం పెట్టుకొని మాజీ సిఎం కెసిఆర్ నల్లగొండ వస్తున్నాడని విమర్శించారు. కృష్ణ నీళ్ళతో రాయలసీమని రతనాల సీమ చేస్తానని ఎలా అన్నావో చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభ ఎందుకు పెడుతున్నారో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని గత ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో చిత్తుగా ఓడించిన వారి బుద్ది వస్తలేదని విమర్శించారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల లబ్ది కోసమే ఈ సభ పెడుతున్నారు. నల్లగొండ ప్రజలకు మంగళవారం గడియారం సెంటర్‌లో ఎల్ఈడి స్క్రీన్లు పెట్టి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జుకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి జులకంటి ధనలక్ష్మి, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఇంతియాజ్, యూత్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా, సైదిరెడ్డి, వెంకన్న, రామకృష్ణ, నాగిరెడ్డి, షబ్బీర్ బాబా, శ్రీను, దాసరి, విజయ్, అజయ్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నల్లగొండలో జరిగే కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయండి

వలిగొండ ప్రభాతవార్త: కృష్ణానది జలాలపై తెలంగాణ హక్కులను కాపాడడం కోసం నేడు నల్లగొండలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలని భువనగిరి నియోజకవర్గ ఇంచార్జీలు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, కేవీ రామకృష్ణరావులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో తుమ్మల వెంకట్ రెడ్డి అధ్యక్షతన స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేసీఆర్ బహిరంగ సభ పేడుతుండంగానే అసెంబ్లీలో కృష్ణావాటర్ బోర్డుపై సమావేశం నిర్వహించడం, ఇది బీఆర్ ఎస్ పార్టీ మొదటి విజయం అని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చ కుండా ప్రతిపక్షంపై బురద జల్లడం అవివేకమని, తెలంగాణ తల్లి ఇగ్రహంలో మార్పు చేయడం అనవం, చార్మినార్‌ను తొలగించడం అనే దానికి అర్థం తెలియని పాలకులు కాంగ్రెస్ పార్టీ పాలకులని ఎద్దేవా చేశారు. ప్రగతి భవన్‌ను



ప్రజాభవనం చేయడం ఇలాంటి మార్పులు అవేకమని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడి శిషుడని, తెలంగాణని ఆంధ్రలో కలిపే కుట్ర జరుగుతున్నట్లుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నట్లు కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. నల్లగొండ జిల్లా అన్ని విధాలుగా వెనుకబడినదని, వలిగొండ మండలం సంకిశాలలో పల్లె నిద్రా చేసి సమస్యను తెలుసుకొని, ఫ్లోరిన్ రహిత జిల్లాగా మార్చాలని నల్లగొండ ప్రాంతానికి త్రాగునీటిని కృష్ణానది, గోదావరి నది నుండి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరు అందించి, ఫ్లోరిన్ రహిత జిల్లాగా మార్చింది కేసీఆర్ అని గుర్తుకు కాంగ్రెసోళ్ళు తెచ్చు కొని, కేసీఆర్ నల్లగొండకు భరాభర్ వస్తాడని, బరాభర్ సభ నిర్వహిస్తాడని, రూ.2 లక్షల మంది తో సభ జరుగుతుందని, మంత్రి కోమటిరెడ్డి వెంకటిరెడ్డికి దమ్ము ఉంటే సభను ఆపమని సవాల్ విసిరారు. కేసీఆర్ నిర్వహించే సభను ఆపై ధైర్యం రాష్ట్రంలో ఎవ్వరికి లేదని అన్నారు. అభివృద్ధిపై దృష్టి సారించాలి కాని ప్రతిపక్ష నాయకులపై కక్ష్య సాదింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, చెరుకు శివయ్య, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, డేగల పాండు, పడమటి మమత, కొమిరెల్లి సంజీవరెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, ఆయిటిపాముల సత్యనారాయణ, పబ్బు స్వామి, వెంకటరమణ, సలీం హస్రోజ్, ఆయిటి పాముల రవీంద్ర, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం

తుర్కపల్లి ప్రభాతవార్త: బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యాదాద్రిలో మంజూరైన మెడికల్ కాలేజ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్‌కు తీసుకెళ్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఇట్టి విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. యదాద్రిలో మంజూరైన కాలేజీని యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో 20 ఎకరాలో స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరంలో యాదాద్రిలో మంజూరైన కాలేజీని బీఆర్ఎస్ నాయకులు ఎందుకు నిర్మించలేదని అన్నారు.



యాదాద్రిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కాలేజీ నిర్మాణం కచ్చితంగా చేపట్టి తీరుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, తుర్కపల్లి మాజీ సర్పంచ్ సోమెల వెంకటేశం, నాయకులు బొల్లారం జగదీష్, వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు భవనం కోసం తనవంతు సహకారం : ఎమ్మెల్యే

బీబీనగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో మున్నూరు కాపు భవనం కోసం ఆ సంఘం అధ్యక్షులు మీసాల నర్సింహ ఆధ్వర్యంలో ఇటీవల ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంకూరి రవి, పోడిశెట్టి శ్రీనివాస్, పద్మ చరణ్, రాజ్, సంకూరి రాజు, తోట మహేష్, సంకూరి సాయిరామ్, తోట హరిక్రిష్ణ, మీసాల శంకర్, శేఖర్, పద్మ, సాయి, చందర్, సంకూరి అనిల్, రాజేష్, శివ తదితరులున్నారు.

# సినీ పక్కీలో.. వృద్దురాలి మెడలో నుంచి బంగారు ఆభరణాల చోరీ

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి చెందిన దేశగోని బాల నర్సమ్మ(85) వృద్దురాలు చిట్యాలలో ఉన్న తన సమీప బంధువ ఇంటికి వెళ్తున్న క్రమంలో చిట్యాల బస్టాండ్‌లో బస్సు దిగింది. ఆమె మెడలో బంగారాన్ని చూసిన గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్‌పై ఎక్కించుకుని వెలిమినేడు గ్రామ సమీపంలోకి తీసుకువచ్చారు. మోటార్ సైకిల్‌పైనుంచి దింపి కొట్టారు. ఆమె మెడలో ఉన్న బంగారాన్ని దొంగిలిస్తున్న తరుణంలో వృద్దురాలు గట్టిగా అరిచింది. అక్కడి నుంచి దుండగులు పరారు అయ్యారు. బాల నర్సమ్మ ఇంకా రాకపోవడంతో బంధువులు వెతుకుతున్న తరుణంలో పెద్దకాపర్తి సమీపంలో కనిపించింది. తనను ఇద్దరు మోటార్ సైకిల్‌పై ఎక్కించుకుని ఇక్కడికి వచ్చి తనను కొట్టి బంగారాన్ని అపహరించారని తెలుపగా వెంటనే బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సురేష్

నాగారం ప్రభాతవార్త: నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుడ్డేటి సురేష్ ఎన్నికైనట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యల్మకంటి సోమయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేశారు. ప్రధాన కార్యదర్శిగా కే.హరీష్, ఉపాధ్యక్షులు ఎస్.కే.అశ్వక్, బి.సంతోష్, కార్యదర్శి అబ్దుల్ లతీఫ్, సహాయ కార్యదర్శి బుర్రి రమేష్ రెడ్డి, కోశాధికారి చామల నరేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నాగరాజులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, జిల్లా అధ్యక్షులు చేవిటి వెంకన్నకి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబుకి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రమేష్‌కి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగయ్యకి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్మకంటి సోమయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.



# కెసిఆర్ సభను అడ్డుకుంటాం: డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఈనెల 13 మంగళవారం నల్లగొండలో తలపెట్టిన బహిరంగ సభను అడ్డుకుంటామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ కెసిఆర్ సిఎంగా ఉన్నప్పుడే కృష్ణాజలాల హక్కులు పక్కా రాష్ట్రానికి కట్టబెట్టి కాంగ్రెస్‌ని నిందించడం సిగ్గు చేటన్నారు. అరు గ్యారెంటిలను 100 రోజుల్లో అమల ుకు కట్టుబడి ఉందన్నారు. అస త్య అరోపణలతో కాంగ్రెస్‌పై బురద జల్లితే ఊరుకోబోమని హెచ్చ రించారు. రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్ మాట్లాడుతూ ప్రాజెక్టుల పేరుతో కెసిఆర్ రాష్ట్రాన్ని దోచుకుంటే లిప్టుల పేరుతో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు వందల కోట్లు వెనకేస్తున్నాడని అరోపించారు. త్వరలోనే తమ ప్రభుత్వం




బిఆర్ఎస్ అవినీతిపై విచారణ చేపడుతుందని, కెసిఆర్ కుటుంబంతో పాటు భాస్కర్‌రావు కూడా జైలు పాలు కాక తప్పదన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు మాట్లాడుతూ పదేళ్ల రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసి ధరణి పేరుతో 650 ఎకరాలు అక్రమంగా పొందిన కల్వకుంట్ల కుటుంబం, బిఆర్ఎస్ నాయకులు 60 రోజులు కూడా పూర్తి చేసుకోని కాంగ్రెస్ ప్రభుత్వంపై అరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డిలిట్‌నెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, పొదిల శ్రీనివాస్, తమ్మ డబోయిన అర్జున్, పయిడిమర్రి నర్సింహ్మారావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అద్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మాలి కాంతారెడ్డి, గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, బసవయ్యగౌడ్, సత్తిరెడ్డి, పోలగాని వెంకటేష్‌గౌడ్, వినోద్, సురేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదవాలి

## ఎంఈవో బాలాజి నాయక్

*త్రిపురారం,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

విద్యార్థి దశ కీలకమని,వారు తల్లిదండ్రులు ,గురువుల సలహాలు, సహకారంతో జీవితంలో స్థిరపడేందుకు నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకొని వాటిని చేరుకునేందుకు ప్రణాళికాబద్ధంగా ఇష్టంతో చదవాలని మండల విద్యాధికారి ఎం.బాలాజి నాయక్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోపూర్వ విద్యార్థులతో ఏర్పాటు అయిన విస్డం ఫన్ విన్ అనే స్వచ్ఛంధ సంస్థ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి తాము చదవుకున్న విద్యాసంస్థతో పాటు



ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. సమాజంలో అత్యంత పదునైన ,బలమైన ఆయుధం విద్య అని విశ్వసించి అందుకు అనుగుణంతా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, సంస్థ సభ్యులు,పూర్వ విద్యార్థులు అవిరెండ్ల వీరయ్య,మడుపు శ్రీనివాస్,ధనావత్ వెంకటేశ్వర్లు, రేవూరి దశరథ,పామోజు సైదా చారి, ఉపాధ్యా తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

## - సీడీపీవో పద్మావతి

*తిరుమలగిరి సాగర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:*

బాల్య వివాహాలను అరికట్టాలని ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి అన్నారు. సోమవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల పరిధిలోని తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో బేటీ బచావో- బేటీ పడావో, జాతీయ బాలికల దినోత్సవం, మహిళా సాధికారిత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అమ్మాయిలు చదువుకోవాలి, వారిని సంరక్షించబడాలి, బాల్య వివాహాలను అరికట్టాలి, హత్యాచారాలు, లైంగిక వేధింపులను అరికట్టాలని అమె పేర్కొన్నారు.



బాలికలు చదువుకుని అన్ని రంగాల్లో ముందుండాలని అమె సూచించారు. అపద సమయంలో 1098, 100 లకు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కవిత, మీనా, పుష్పలత, విమల, కళావతి, నీలా, రమణ తదితరులు ఉన్నారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో పద్మశాలీ సంఘం ఆధ ్వర్యంలో భక్త మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్య క్రమం నిర్వహించారు. జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ హుజూర్‌నగర్ పట్టణంలో శ్రీభక్త మార్కండేయ ఆలయం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే పద్మశాలీ సంఘం, చేనేత సంఘం సమస ్యల పరిష్కారానికి ప్రభుత ్వం దృష్టి కి తీసుకువెళ్లి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార ్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నామని చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్షులు ముశం సత్యనారాయణ, జిల్లా యువ



జన సంఘం అధ్యక్షులు బొడ్డు చందు, నాయకులు పిండిప్రోలు కోటేశ్వరరావు, శ్రీరాం వెంకన్న, ముసిని రామయ ్య, శంభయ్య, బోళ్ల వెంకటేశం, వీరభద్రం, సిలు వేరు శ్రీను, గంజి శ్రీను పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలను బలపరచండి,

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా నెలకొన్న అనేక ప్రజా సమస్యలను అధ్యయనం చేయడం కోసం కార్యాచరణ ఉద్యమ నిధికి విరాళాలను సేకరించడం కోసం ఇంటింటి సిపిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహా అన్నారు. ఇలా పిల్లయిపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. దశబ్ధతలు గడుస్తున్న ప్రభుత్వాలు మారుతున్న



జిల్లా మౌలిక సమస్యల పరిష్కారానికి నోచుకోవడం లేదని, హా మీలు ఇవ్వడం పదేపదే ప్రజల్ని మో సగించడం పాల కులకు అలవాటుగా మారిందని విమర్శించారు.




# వాడపల్లి ఎస్ఐగా రవికుమార్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వాడపల్లి ఎస్ఐగా ఇరుగు రవికుమార్ సోవ ంవారం బాధ్యతలు స్వీ కరిం చా రు. ఇప్పటి వరకు ఇక ్కడ పని చేసిన రవికుమార్ నార్కట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లగా అయన స్థానంలో చిట్యాల ఎస ్ఐగా పనిచేస్తున్న ఇరుగు రవి కుమార్ బదిలీపై వాడపల్లికి వచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అయనకు సిబ్బంది సాధారణంగా స్వాగతం పలికి, అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ వెంకన్న, మల్లేష్, భాస్కర్, ఖయ్యూం, సంతోష్‌రెడ్డి తదితరులున్నారు.



# హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మిర్యాలగూడ తహశీల్ధార్ హరిబాబు అన్నారు. సోమవారం పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహాన్ని అకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. హాస్టళ్ల నిర్వాహకులు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, వంటలలో నాణ్యమైన కూరగాయలు అహారపద ్ధారాలు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి మండల అధ్యక్షులు ఎంఎ కలీమ్‌లున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం స్వాధీనం

*త్రిపురారం,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా పేదలకు అందవలసిన రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది.అక్రమ రవాణాదారులపై పోలీసులు నిఘా పెట్టడంతో మండలంలోని మారెమ్మగుడి,అంజనపల్లి మార్గంలో సోమవారం తెల్లవారుజామున పోలీసుల వాహన తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా కనిపించిన అశోక్ లేలాండ్ వాహనాన్ని ఆపి పరిశీలించగా, అందులో 20క్వింటాళ్ల (40)బస్తాల పిడిఎస్ బియ్యాన్ని ఆంధ్ర ప్రాంతానికి అక్రమంగా తరలించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. మండలంలోని సీత్యాతండాకు చెందిన ధనావత్ జైపాల్, ధనావత్ సాలమ్మలను విచారించగా, మండలంలోని వివిద గ్రామాలలో సంచరిస్తూ ప్రజల నుండి తక్కువ ధరకు బియ్యం సేకరించి ,ఆంధ్రాలో ఎక్కువ ధరకు విక్రియస్తున్నట్లు తెలిపారు.వాహనంతో సహా ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కైగూరి వీరశేఖర్ తెలిపారు.

# సాదా, సీదాగా ప్రారంభమైన భక్తరామదాసు జయంతి వేడుకలు

**-భక్తరామదాసు జయంతి వేడుకలకు గౌర్హాజరైన మంత్రులు, కలెక్టర్**

**-జయంతి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించిన భద్రాద్రి దేవాలయం ఏఇవో**





**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి గ్రామం రామనామ స్మరణతో అంత రామమయంగా మారింది. భద్రాచలం లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, పరమ భక్తాగ్రేసరుడు, ప్రముఖ వాగ్గేయకారుడు భక్తరామదాసు (కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లి లోని భక్తరామదాస ధ్యాన మందిరం నందు రాష్ట్రా భాషా సాంస్కృతికశాఖ, భద్రాద్రి సీతారామచంద్రస్వామి దేవాలయం, జిల్లా కలక్టర్, భక్తరామదాస విధ్వత్ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుపనున్న భక్తరామదాసు 391వ జయంతి ఉత్సవాలు తొలిరోజైన సాదా,సీదాగా ప్రారంభమైనాయి. ఈ జయంతి ఉత్సవాలను భద్రాద్రి దేవాలయం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్ జ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. ఇక్కడ జరిగే భక్తరామదాసు జయంతి ఉత్సవాల ప్రారంభసభకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్‌లతో పాటు మరి కొందరు ప్రముఖులు హాజరౌతున్నట్లు నిర్వాహకులు కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించినప్పటికి ఫలితం లేకపోయింది. నిర్వాహకులు ఆశించినట్లుగా రాష్ట్ర మంత్రులు, జిల్లా కలక్టర్ భక్తరామదాసు జయంతి ఉత్సవాల ప్రారంభసభకు గైర్‌హాజరైనారు. ఎవ్వరు వచ్చినా, రాకపోయినా భక్తరామదాసు జయంతి ఉత్సవాలను నిర్వాహకులు లాంఛనంగా ప్రారంభించారు. ఇక్కడి భక్తరామదాసు జయంతి ఉత్సవాల కోసం అప్పటి రాష్ట్ర ఆర్అండ్‌బిశాఖ మంత్రి హోదాలో తుమ్మల నాగేశ్వరరావు మంజూర్ చేసిన రూ.3కోట్ల నిధులతో నిర్మిస్తున్న భక్తరామదాస ఆడిటోరియంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ ఆధేశించినప్పటికి అందుకు నోచుకోకుండా పోయింది. భక్తరామదాసు జయంతి తొలిరోజున భక్తరామదాస ధ్యాన మందిరంలోని శ్రీసీతారామ,లక్ష్మణ స్వామి విగ్రహాలకు అభిషేకాలు, పూజాధికాలు, గోపూజ. వేదపఠనం జరిపారు. భక్తరామదాసు ధ్యాన మందిరం ఆవరణ లోని భక్తరామదాసు కాంస్య విగ్రహంకు మంగళవాయిధ్యాల మధ్య అర్చకులు సౌమిత్రిరమేష్ పాలాభిషేకం నిర్వహించారు. మూడు రోజుల పాటు జరగనున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాల కోసం భక్తరామదాస ధ్యాన మందిరం ఆవరణలోనే నిర్వాహకులు షామియానాలతో ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జిల్లా పర్యాటకశాఖ అధికారి సుమన్‌చక్రవర్తి, నేలకొండపల్లి-1 ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి-2 ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, భక్తరామదాస విధ్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవిప్రసాదు, మన్నె కోటేశ్వరరావు, వాసం లక్ష్మయ్య, పురాణం దివాకరశర్మ, భక్తరామదాస ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్, నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, కార్యదర్శి యలమద్ది లెనిన్, కోశాధికారి తెల్లగొర్ల చిన్న లింగస్వామి, సభ్యులు గెల్లా జగన్‌మోహన్‌రావు, నెల్లూరి వీరబాబు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, వల్లంచెట్ల భాస్కరరావు, గెల్లా మహేష్, ఏటుకూరి రామారావు, మరికంటి రేణుబాబు, వజ్జ శ్రీనివాసరావు, సామాల కోటేశ్వరరావు, పలువురు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# కుల వృత్తి, చేతివృత్తి, కళాకారుల సంక్షేమానికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం

**- అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ రాంబాబు**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద కుల వృత్తి, చేతివృత్తి, కళాకారుల సంక్షేమానికి అమలు చేసునతన్న పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ పథకం కింద లబ్ధిదారుల ఆన్‌లైన్ నమోదు చేసుకునేందుకు అవగాహన సదస్సును నిర్వహించారు. సాంప్రదాయ కులవృత్తులు, చేతివృత్తులు లాభదాయకంగా మార్చడం, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. జిల్లాపరిశ్రమల అధికారి సీతారాం మాట్లాడుతూ... విశ్వకర్మ పథకంపై ఏర్పాటు చేసిన ఈ సెమినార్ పీఎం విశ్వకర్మ యోజన పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకునేలాగా చూడాలని సూచించారు. కుమ్మరి, కమ్మరి, మంగలి, వడ్రంగి, రజక, వడ్డెర, కంసాలి, దర్జి లాంటి చేతి వృత్తులపై ఆధారపడి జీవించే వారంతా ఈ పథకం ఆర్థిక సహాయానికి అర్హులని అన్నారు. ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, రేషన్ కార్డులను ధృవీకరణ పత్రాలతో సీఎస్సీ సెంటర్లలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారిని ఎంపిక చేసిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్సీ కార్పోరేషన్ జిల్లా ఈడీ సంజీవరావు, మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లాలానగర్



డీఎఫ్‌వో శివకుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇందిర, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంరెడినడ, స్టీరింగ్ కమిటీ మెంబర్లు ఆకుల నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డిలుఏ పాల్గొన్నారు.



## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్ రాంబాబు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాటిని అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూధన్‌రాజు, డీఆర్‌వో రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## అడవి జంతువుల వేటకు విద్యుత్ తీగలు అమరస్తే కఠిన చర్యలు

**-మణుగూరు సీఐ ఏ.రమాకాంత్**



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 ః** అడవి జంతువులను వేటాడటానికి ఎవరైనా విద్యుత్ తీగలు అమరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ హెచ్చరించారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. కొందరూ అడవి జంతువులను వేటాడే వేటగాళ్ల కరెంటు తీగలు ఏర్పాటు చేయడం వల్ల పంటపొలాలకు, పనులకు వెళ్లే రైతులు, రైతు కూలీలు, జంతువులు విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో గతంలో ఇలాంటి సంఘటనలు సంబవించి అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ జంతువులను వేటాడటం కోసం కరెంటు తీగలు ఏర్పాటు చేసే వ్యక్తులపై నిఘా పెట్టి కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్ ఆఫరేషన్‌లో భాగంగా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అడవిలో అక్రమంగా ఏర్పాటు చేసిన కరెంటు తీగలు తగిలి ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఎవరైనా వ్యక్తులు అక్రమంగా కరెంటు తీగలు అడవిలో అమర్చినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని, 8712682089నెంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. ఈ సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణం కోసం పరిశీలన



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 ః** మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో నూతనంగా టాటా టెక్నాలజీ లిమిటెడ్ వారు నిర్మించనున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ నిర్మాణం కోసం స్థలాన్ని సోమవారం వరంగల్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి.సీతారాములు పరిశీలించారు. కొత్తగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐల్లో ఆధునీక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసం తీసుకున్న నిర్ణయంలో భాగంగా ప్రభుత్వ ఐటీఐల్లో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కావాల్సిన వసతులను గుర్తించారు. రోజు రోజుకు పెరుగుతున్న ఆధునీక సాంకేతికతను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంలో భాగంగా టాటా కంపెనీతో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందుకు కావాల్సిన స్థలం పరిశీలించడం జరిగిందని ఏజెన్సీ విద్యార్థులకు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్, ట్రైనింగ్ అధికారి జి.రవి ఉన్నారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయండి

**నూతనకల్,12ఫిబ్రవరి,(ప్రభాతవార్త):** జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాల నాయకత్వంలో మోడి అనుసరిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలపై,మతతత్వ ఫాసిస్టు విధానాలను నిరసిస్తూ ఈ నెల 16వ జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలంటూ మండల కేంద్రంతోపాటు చిల్పకుంట్ల గ్రామంలో సోమవారం బైక్ ర్యాలీలను సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం,(ఏఐకెఎంఎస్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై పలు నినాదాలు చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్ మాట్లాడుతూ పదేళ్ల మోడి పాలనలో వ్యవసాయ,కార్మిక రంగాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు. ఈ కాలంలో లక్షమందికి పైగా రైతులు ,వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తర ప్రదేశ్ లకింపూర్ కేరిలో నలుగురు , ఒక జర్నలిస్టు హత్యకు బాధ్యులైన కేంద్ర మంత్రిపై నేటి వరకు చర్యలు తీసుకోకుండా తన క్యాబినెట్‌ను కొనసాగించడం అన్యాయం అన్నారు. దేశ జనాభా 142 కోట్లు ఉంటే నేటి దేశ అప్పు 165 లక్షల కోట్లకు పెరిగిందని ,ఈ తొమ్మిదేళ్ల కాలంలో 110 లక్షల కోట్లు అయ్యిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గంట నాగయ్య, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ జిల్లా కమిటి సభ్యులు పెద్దింటి రంగారెడ్డి,పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పోలెబోయిన కిరణ్ కుమార్, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, మున్న ,అశోక్,ముప్పని సుదర్శన్‌రెడ్డి, దగ్గుల మల్లయ్య,ముండ్ల మల్లయ్య, బాణాల వెంకట్‌రెడ్డి, చీమల సోమయ్య,బిక్కి రవి, పులుసు క్రాంతి, మణికుమార్, నాగమల్లు, రాజు, మహేందర్,తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయాలి

## కరపత్రాన్ని ఆవిష్కరించిన చైర్మన్, సభ్యులు

**పెన్‌పహాడ్,12ఫిబ్రవరి,(ప్రభాతవార్త):** మండలంలోని గాజుల మల్కాపురం గ్రామ శివారులో గుట్టల మధ్యన ప్రధాన రహదారి వెంట కొలువై ఉన్న గిరిజనుల ఆరాధ్యదైవం సమ్మక్క సారలమ్మ జాతరను ఈ నెల21 నుండి 24 వరకు నిర్వహిస్తుండగా,ఈ జాతరకు భక్తులు విశేషంగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆలయ కమిటి చైర్మన్ నాతాల వెంకట్‌రెడ్డి ,కాంగ్రెస్ జల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న, మాజి సర్పంచ్ బండి ధనమ్మ రామకృష్ణారెడ్డిలు కోరారు.సోమవారం సమ్మక్క సారలమ్మ జాతరకు సంబందించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.ఈ జాతర సందర్భంగా తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా కోలాట, డాన్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అదేవిదంగా దేవినేని బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు ఎటుంటి ఎంట్రీ ఫీజు లేకుండా ఆలయ కమిటివారికి తెలియజేసి తమ టీము పేరు నమోదు చేసుకోవాలని కోరారు.క్రీడాకారులకు భోజన వసతి కూడా ఉంటుందని, గెలుపొందినవారికి బహుమతి ప్రధానాలు ఉంటాయిన్నారు.ఈ జాతరకు తరలివచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ శ్రీరాములు,మధుసూదన్‌రెడ్డి, దొంతగాని గోపయ్య, కుందూరి ప్రభాకర్‌రెడ్డి, బచ్చలకూరి రామచంద్రు, షేక్ బేగంజాన్ పాషా, మండాది పాపయ్య, బెల్లంకొండ డాంగే ,తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**మోతె,12ఫిబ్రవరి,(ప్రభాతవార్త):** మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి నిధులనుండి 10 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మేదారపట్ల వెంకటనారాయణ,మాజి సర్పంచులు గుడిపూడి వెంకటేశ్వర్‌రావు, సీత శ్రీనివాస్ యాదవ్, మాజి ఉప సర్పంచ్‌లు రెడ్డిమళ్ల సత్యం, ఏలూరి సత్యనారాయణ, మాజి వార్డు మెంబర్లు దున్నపోతుల రవి, ఏలూరి పార్వతి వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు పోటు ముఖర్జి,దున్నపోతు వీరమళ్ళ,దున్నపోతుల అంజయ్య,యూత్ అధ్యక్షులు దున్నపోతుల వెంకటరమణ, బతెం సైదులు, ఏలూరి కృష్ణ, పోటు వాసు, కార్తేశ్వరవు,తుపాకుల నాగేశ్వరావు, రావిల్లా మల్లయ్య, సిద్ధార్థ, వీరయ్య,నాగరాజు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

**మోతె,12ఫిబ్రవరి,(ప్రభాతవార్త):** మండల ఎస్ఐగా బి. యాదవేందర్‌రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ,బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. నూతన ఎస్ఐకి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు సూర్యాపేటకు బదిలీపై వెళ్లారు.



## పాఠశాలకు క్రీడా వస్తువులు పంపిణి

**మోతె,12ఫిబ్రవరి,(ప్రభాతవార్త):** నామవరం గ్రామంలో కీసర విజయ్‌పాల్‌రెడ్డి ప్రాథమిక పాఠశాలకు సోమవారం 10వేల రూపాయల విలువ చేసే క్రీడా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు విజయపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్, కాంప్లెక్స్ ప్రాధనోపాధ్యాయులు ఆనంద్ కిషోర్, ఉపాధ్యాయులు దేవిడ్, సురేష్ కుమార్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను పూర్తిగా రద్దు చేయాలి

### చిరందాసు ధనుంజయ్

**రామన్నపేట, ఫిబ్రవరి12 (ప్రభాతవార్త)**



ప్రభుత్వం కెమిస్ట్ అండ్ డ్రగిస్టులకు విధిస్తున్న ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను పూర్తిగా రద్దు చేయాలని కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిరందాసు ధనుంజయ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నియమనింబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని సభ్యులకు సూచించారు. డ్రగిస్టుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు రమేష్, జిల్లా కోశాధికారి కె.భాస్కర్, జిల్లా సంయుక్త కార్యదర్శి జి.శంకరయ్య, చైటుప్పల్ మండల అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి., సి.హెచ్ గోపి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు విటమిన్ ఏ ద్రావణాన్ని తాగించాలి

**నూతనకల్,12ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**



చిన్న పిల్లలు రేచీకటి రాకుండా విటమిన్ ఏ ద్రావణాన్ని త్రాగించి వారిని రేచీకటి బారినుండి కాపాడాలనిఉ ఏఎన్ఎం పుష్ప అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో చిన్నపిల్లకు విటమిన్ ఏ ద్రావణాన్ని త్రాగించారు.అనంతరం మాట్లాడుతూ ఈ ద్రావనాన్ని 9నెలల నుండి 5 సంవత్సరాల వయసుగల పిల్లలకు త్రాగించవచ్చని , 9 నెలలనుండి 12 నెల వరకు 1ఎంఎల్, 1 సంవత్సరం నుండి 5 సంవత్సరాల వరకు 2ఎంఎల్ ద్రావణాన్నా తాగించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ల రాజేశ్వరి,దేవిరెడినడ రేణుక,సంతోష, రహిమ,నాగలక్ష్మి, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసం

**నూతనకల్,12ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని 1వ,4వ అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడీ సూపర్వైజర్‌లు మంజులత, పద్మలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అందజేసే పౌష్టికాహారాన్ని బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి, రహిమ, రఫియా, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాజెక్టులు ఆంధ్రాకు తాకట్టు పెట్టిందే కేసీఆర్

**ఆలేరు ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రాజెక్టులు ఆంధ్రకు తాకట్టు పెట్టింది తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆలేరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ మండిపడ్డారు. సోమవారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసం కృష్ణ నీళ్లపై, సభ పేరుతో తెలంగాణ ప్రజలను మరోసారి సెంటిమెంటుతో మోసం చేద్దామని చూస్తున్న కేసీఆర్, అని, మార్పు వచ్చింది ఇకపై సెంటిమెంటుతో ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు గెలువలేవు అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సారథ్యంలో ఆలేరు అభివృద్ధి ప్రధాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య మార్గదర్శకంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతోందని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలు అమలవుతున్నవని, మరో రెండు గ్యారెంటీలు అతి కొద్ది రోజుల్లో అమలు కాబోతున్నాయని, ఇక సెంటిమెంటుతో ఓట్లు సీట్లు దండుకునే రోజులు పోయాయని, అతి త్వరలో యాదాద్రి పునర్నిర్మాణంలో జరిగిన అవినీతిని బయట పెడతామని తెలిపారు.

## ఛత్రపతి మహారాజ్ పోస్టర్ ఆవిష్కరణ

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**



ఈ నెల 25న ఆదివారం భువనగిరిలో హిందు వాహిని వారి ఆధ్వర్యంలో జరగబోయే ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా సోమవారం పోచంపల్లిఓ వీహెచ్‌పీ, శివాజీ సేన వారి ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత హిందూవాహిని ప్రచార కమిటీ కన్వీనర్ గీస ఆనంద్, సభ్యులు, రామగొని భాను, ఉదరి రామరాజు, రావుల మహేష్, ముల్కల సాయి గణేష్, పోచంపల్లి విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ) సభ్యులు ఎలగందుల నర్సింహా, బల్ల దుర్వాసులు, శివాజీ యూత్ సభ్యులు గోలను కొండ ప్రభాకర్, సీత స్వామి, బేతి నిఖిల్, బుగ్గ శివాజీ, పున్న సాయి కిరణ్, బీజేపీ పట్టణ నాయకులు రచ్చ చంద్ర శ్రేఖర్, గంగపురం శ్రవణ్, బడుగు శ్రీకాంత్, వంగూరి సిద్దు, చిట్టిమల్ల ప్రవీణ్, అనిల్‌కుమార్, వంగూరి కుమార్, చిలువేరు నరేందర్, తావుటం ఉమాకంత్, మావిల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ జన్మదిన సందర్భంగా షెడ్డు నిర్మాణానికి రూ.1.50లక్షల విరాళం

**ఆలేరు ప్రభాతవార్త:**



ఆలేరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్టేజి, షెడ్డు నిర్మాణానికి జనగాం సుశీలమ్మ, నరసింహారెడ్డి జ్ఞాపకార్థంగా టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తన స్వంత ఖర్చులతో సోమవారం రూ.1,50,000తో షెడ్లు, స్టేజీని నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఒక లక్ష్యంతో ఉన్నతంగా ఎదగాలన్నారు. గతంలో విద్యార్థులకు లైబ్రరీ రూము ఏరాప్టు చేసి పుస్తకాలను అందజేశారు. కాంగ్రెస్ నాయకులు శాలువ, గొంగడితో జనగాం ఉపేందర్ రెడ్డిన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లావణ్య వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అజయ్, జాహంగీర్, విక్రమ్, క్రాంతి, దశరథ, ఉపాధ్యాయులు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఘనంగా భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం మార్కండేయ జయంతి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉ దయం జండావిష్కరణ గావించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ భక్త మార్కండేయ స్వామి వారికి మంగళహారతులతో మహిళలు పూజలు చేసి పూలమాలలతో అలంకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రాజాపేటలోని అన్ని వాడకట్టులలోని పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాంప్రదాయంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, యువకులు, యువతులు, పెద్దలు, ఇతర గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ని జయప్రదం చేయండి

### -సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రజలకు పిలుపునిచ్చారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో సమ్మె, గ్రామీణ బంద్ పోస్టర్‌ని స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భందా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్నా రైతాంగ, కార్మిక, ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం అవలంబించే కార్మిక, రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలు మతతత్వ ధోరణులకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగుతున్న దేశ వ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో రైతులు, కార్మికులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాదారపు మల్లేష్, సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, సీఐటియు సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, నాయకులు చెరుకు మల్లేశం, రైతు సంఘం నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, గొర్రెల కాపరుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు గునమొని స్వామీ, నాయకులు రేసు యాదిరెడ్డి, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విధుల నుండి రిలీవ్ అయిన ఎంపీడీఓ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



జనరల్ ఎలక్షన్(లోక్‌సభ) 2024 ఉన్నందున రాష్ట్రస్థాయిలో ఎంపీడీఓలకు ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులను అనుసరించి తుర్కపల్లి మండల ఎంపీడీఓ మానే ఉమాదేవి జనగామ జిల్లాకు బదిలీ అయ్యారు. సోమవారం సాయంత్రం ఆమె వీధుల నుండి విడుదల అయ్యారు.




## రాజాపేట ఎంపీడీఓకు సన్మానం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట ఎంపీడీఓగా చక్కటి విధులు నిర్వర్తించిన జ్ఞాన ప్రకాశరావును సోమవారం పలువురు సత్కరించారు. ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, ఎంపీవో దినకర్, రాజాపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బేగంపేటలో జయంతి ఉత్సవాలు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో సోమవారం భక్త మార్కండేయ జయతోత్సవం సందర్భంగా బేగంపేటలోని పద్మ శాలీలు భక్త మార్కండేయ జయంతోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భోగ హరినాథ్, పెంట ఆంజనేయులు, పెంట గోపాల్, భోగ కమలాకర్, చెడుచూపు కృష్ణ, నల్ల విష్ణు, భోగ నాగరాజు, తిడుతూపు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ట్యూషన్ ప్రారంభోత్సవం

**ఆలేరు ప్రభాతవార్త:**



ఆలేరు సంఘమిత్ర సేవా సమితి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు బోట్ల సంపత్, సహకారంతో సంఘమిత్ర సేవా సంఘం సభ్యులు మండల ఇంచార్జ్ కుళ్ళ సిద్ధులు ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు మున్సిపల్ పరిధి బహదూర్ పేటలో బాల మదిరం(ఏకలవ్య) సెంటర్‌లో 20 మంది విద్యార్థులతో ఉచిత ట్యూషన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వార్డు కౌన్సిలర్ రాయపూరం నర్సింహులు, ఏఎంసి డైరెక్టర్ కుండే సంపత్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పల్లె మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం కోరుతూ ఎన్‌సిసి ఇంటింటి అవగాహన

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలో సోమవారం పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా ఎన్‌సిసి విద్యార్థులచే ప్లాస్టిక్ నిషేధం కొరకు ర్యాలీ, ఇంటింటికి అవగాహన నిర్వహించారు. రాజాపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి దినకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రేకుపల్లి భాస్కర్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు.



# నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక ఏకగ్రీవం

**- చైర్మన్‌గా బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్‌గా అలక సరిత**

**- మున్సిపాల్టీ కాంగ్రెస్ హస్తగతం**

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర మన్‌గా అలక సరితలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం హుజూర్‌నగర్‌ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర మన్‌ల ఎన్నికకు కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీకి వైస్ చైర్మన్‌గా చల్లా శ్రీలతారెడ్డి కౌన్సిలర్ పదవికి, వైస్ చైర్మన్ పదవులకు రాజీనామా చేయడం, అలాగే మున్సిపల్‌చైర్మన్ జయబాబుపై జనవరి 23న కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టి గద్దె దించడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. సమావేశానికి కౌన్సిలర్లు కొణతం చినవెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, అలక సరిత,





కొదమగుండ్ల సరిత, షేక్ షహనాజ్, తాళ్లూరి సాయి, నూకల సుగుణమ్మ, బచ్చలకూరి ప్రకాశ్, అమరవరపు లలిత భరత్, కుంకు సులోచన, వేమూరి నాగమణి, షేక్ బాషలు హాజరైనారు. సమావేశానికి కోరం పూర్తి కావడంతో ఎన్నికల అధికారి జగదీశ్వర్‌రెడ్డి మొదట చైర్మన్ అభ్యర్థిగా పేరు సూచించాలని కోరగా కౌన్సిలర్ బైరెడ్డి జితేందర్‌రెడ్డి బచ్చలకూరి ప్రకాశ్ పేరును ప్రతిపాదించారు. మరో కౌన్సిలర్ బాషాబలపరిచారు. నిర్దేశిత సమయం వరకు మరో అభ్యర్థి పేరును సభ్యులెవరు సూచించకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవమైందని చైర్మన్‌గా బచ్చలకూరి ప్రకాశ్ పేరును ప్రకటించారు. ఈమేరకు నియామకపత్రం అందజేసి వెను వెంటనే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం వైస్ చైర్మన్ ఎన్నిక కొరకు సమావేశం రెండు గంటలు వాయిదా వేశారు. తదనంతరం వైస్ చైర్మన్ పదవికి సమావేశం నిర్వహించగా కౌన్సిలర్లు నూకల సుగుణమ్మ, తాళ్లూరి సాయిలు సమావేశ మందిరాన్ని విడిచి వెళ్లారు. అయినప్పటికీ కోరం సరిపోవడంతో వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభించారు. వైస్ చైర్మన్ అభ్యర్థిగా అలక సరిత పేరును సూచిస్తూ కుంకు సులో చన ప్రతిపాదించగా కౌన్సిలర్ లలితా భరత్ బలపరిచారు. ఒకే ఒక్క నామినేషన్ రావడంతో వైస్ చైర మన్‌గా అలక సరిత నియామకం ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధి కారి ప్రకటించి నియామకపత్రం అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. నేరేడుచర్ల చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో పార్టీ

శ్రేణులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. పలువురు అభిమానులు నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్లకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంట అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించారు.

# కృష్ణా జలాలపై పరిరక్షణకు నేటి ఛలో నల్లగొండ సభను జయప్రదం చేయాలి

**- డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి**

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



కేంద్రం పరిధినుంచి శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌లను పరిరక్షించేందుకు, కెఆర్ఎంబిపై వాస్తవాలు వివరించేందుకు, తెలంగాణ రాష్ట్ర హక్కులు సాధించడమే లక్ష్యంగా ఈనెల 13న కెసిఆర్ అధ్యక్షతన జరిగే ఛలో నల్లగొండ సభను విజయవంతం చేయాలని జిల్లా సహకార సంఘం డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి కోరారు. ఆయన సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందనికృష్ణానదిపై శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌ల నిర్వహణను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కెఆర్ఎంబికి అప్పజెప్పడంతో నల్లగొండ జిల్లా ప్రజలకు, రైతులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,ముఖ్యంగా రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో కొణతం లచ్చిరెడ్డి, బొడ్డుపల్లి సుందరయ్య, కట్ట వెంకటరెడ్డి, సులువ యాదగిరి, వజ్రపు శేఖర్, ఇంజమూరి రాములు, ఇంజమూరి రాజేష్, గంట సైదులు, కొణతం చిన సత్యనారాయణరెడ్డి, శ్రీను, చంద్రయ్య, హుస్సేన్, కైరున్‌బి, భరత్, చందయ్య, లింగయ్య పాల్గొన్నారు.

# భారత్ బంద్ సమ్మెను విజయవంతం చేయండి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

భారత్ బంద్ సమ్మెను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీసంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య కోరారు. సోమవారం పట్టణంలోని ఇందిరాసెంటర్‌లో రైతుకూలీ సంఘం, ఐఎన్‌టియుసిల ఆధ్వర్యంలో ఈనెల 16న జరిగే పారి శ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ పోస్టర్లను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీసంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేకవిధానాలకు నిరసనగా ఈనెల 16న ఐక్య కార్మిక సంఘాలు పారిశ్రామిక సమ్మె భారత్ బంద్‌కి పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం దేశంలో దురా మ్మార్గమైన పాలన కొనసాగిస్తుందని, ఢిల్లీలో రైతాంగం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటం చేయడంతో ఈ చట్టాలను



ఉద్యమాలకు భయపడి వెనక్కి తీసుకోవడం జరిగిందన్నారు. రైతాంగానికి ఈ సందరంగా ఇచ్చిన హామీలను పక్కన పెట్టేశారని వాటి అమలు మరిచారని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించిన అనేక చట్టాలను కుదించి వాటిని నాలుగుకోడ్‌లుగా విభజించి కార్పోరేట్ శక్తులకు, బహుళ జాతికంపెనీలకు మేలు చేసేవిధంగా చట్టాలను రూపొందించారన్నారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు ఊతం అందించే ప్రయత్నం చేస్తున్నారని మోడీ అవలంబిస్తున్న ప్రజా కంతక పాలనను నిరసిస్తూ 16న జరిగే భారత్ బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, కాకి అజయ్, వి.నరిసింహారావు, పి.నాగయ్య, మేకల కనకారావు, నూకల చంద్రం, ఉదయగిరి, కామళ్ల శ్రీను, ఎం.చంద్రరావు, గురవయ్య, నగేష్ తదితరులుపాల్గొన్నారు.




# నేరేడుచర్ల ఎస్ఐగా రవీందర్

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



నేరేడుచర్ల ఎస్ఐగా రవీందర్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన పి.పరమేష్ మేళ్లచెరవుకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో వీఆర్‌లో ఉన్న రవీందర్ నేరేడుచర్లకు బదిలీ కాగా నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరిస్తానని అన్ని వర్గాలవారు సహకరించాలని కోరారు.

# మేళ్లచెరువు ఎస్ఐగా పరమేష్

*మేళ్లచెరువు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ పి.పరమేష్ సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామాలలో శాంతి భద్రతలను పూర్తిస్థాయిలో పరిరక్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్డీవో సారధ్యంలో 13వ తేదీన మేళ్లచెరువు తిరునాళ్ల జాతర ఏర్పాట్ల సమావేశం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం జరిగిన తిరునాళ్ల జాతర సమీక్ష సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13వ తేది మంగళవారం ఉదయం 10గంటలకు హుజూర్‌నగర్ ఆర్డీవో సారధ్యంలో మహా శివరాత్రి తిరునాళ్ల జా తర ఏర్పాట్ల సౌకర్యాల సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండలంలోని సిమెంట్ పరిశ్రమలకు చెందిన అధికారులు, ప్రభల కమిటి, ఎద్దులపందేల కమిటి, వివిధ కమిటీల సభ్యులు తప్పనిసరిగా పాల్గొని ఐదు రోజుల తిరునాళ్ల జాతరలో పాల్గొనే లక్షలాది మంది భక్తుల సౌకర్యాల గురించి, ఏర్పాట్ల గురించి చర్చించాలని, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జాతర కమిటీల, అభివృ ద్ధి కమిటీల సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కొనసాగుతున్న మహా సౌరయాగం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం త్రిచమహా సౌరకరుణ ద్వాదశావరణపూర్వక మహాసౌరయాగ మహోత్సవ కార్య క్రమా లు ఘనంగా కొనసాగుతునాన్నయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ సీతాకుమారి, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సాయిగోపాలశర్మ, సాయిశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# పీఏసీఎస్ ఛైర్మన్‌పై అవిశ్వాస ఫలితాలపై ఉత్కంఠ

**-అవిశ్వాసంపై కోర్టుకు వెళ్లిన ఛైర్మన్**

**-కోర్టు పరిధిలో ఉన్నందున ఫలితాలు వెల్లడించని అధికారులు**

అడ్డగూడూరు, ప్రభాతవార్త:

అడ్డగూడూరు ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై వెలువడే ఫలితాన్ని ప్రకటించవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు ఎన్నికల అధికారి డీసీవో ప్రవీణ్ కుమార్ విలేకరులకు తెలిపారు. ఛైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లుపై పాలకవర్గం సభ్యులు జనవరి 22న అవిశ్వాస తీర్మాన కాపీని డీసీవోకు అందజేశారు. ఈ నేపథ్యంలో సహకార సంఘా నియమనిబంధనల మేరకు సోమవారం డీసీఓ ప్రవీణ్ కుమార్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. మొత్తం 13 మంది డైరెక్టర్ల గాను 10 మంది డైరెక్టర్ల అవిశ్వాస తీర్మానానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. అవిశ్వాసంపై కోర్టులో



పరిధిలో ఉన్నందున అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన ఫలితాలను బహిరంగపరచడం లేదని, వాటి వివరాలను సీల్డ్ కవర్‌లో కోర్టుకు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# తండాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

మఠంపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

తండాలలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజునాయక్ అన్నారు. సోమవారం మండలంలోనిగుర్రంబోడుతండా, రాంచంద్రాపురంతండాలలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాల అభివృద్ధికి కాంగ్రెస్‌పార్టీ కట్టుబడి ఉందని, ప్రతి తండాలో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందే లా పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేసే దిశగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు మాలోతు భీముడునాయక్, రామారావునాయక్, మాజీ ఎంపిటిసి బోడ్కనాయక్,



లచ్చీరాంనాయక్, నాయకులు కొండానాయక్, కృష్ణానాయక్, మోహన్ నాయక్, నాగు నాయక్, వశ్యనాయక్, దేశ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటి పిచ్చయ్యకు నటసార్వభౌమ నవరస నటుడు రంగస్థల అవార్డ్ ప్రదానం

మఠంపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన సీనియర్ రంగస్థల నటుడు గుంటి పిచ్చయ్యకు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నవరసనటుడు ఎస్వి.రంగారావు స్మారక రంగస్థల అవార్డ్‌ను సోమవారం హైద్రాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయగానసభ హాల్‌లో కళానిలయం సాంస్కృతిక సంఘం సేవాసంస్థ ఆధ్వర్యంలో జంధ్యాల 73వ జయంతినిపురస్కరించుకొని జరిగిన సాహితి వేడుకలలో ఈయనకు ఈ అవార్డ్ ప్రదానం చేశారు. ప్రముఖ సినీ హీరో హరీష్ చేతుల మీదుగా గుంటి పిచ్చయ్య ఈ అవార్డ్ అందుకున్నారు. అవార్డ్ రావడం పట్ల కళాకారులు, రచయితలు, ఆధ్యాత్మికవేత్తలు, సాహితి అభిమానులు, కళాపోషకులు హర్షంవ్యక్తం చేశారు.



## వైష్ణవి ఆత్మహత్యపై న్యాయ విచారణ జరపాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త




జిల్లాలోని సూర్యాపేట మండలం ఇమాంపేట గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ మృతి చెందిన సూర్యాపేట కేంద్రానికి చెందిన దగ్గుపాటి వైష్ణవి కుటుంబానికి న్యాయం చేయాలని సూర్యాపేట మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి అన్నారు. వేధింపుల వల్లే వైష్ణవి మృతి చెందిం దని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ని, ఆర్‌సివోలను వెంటనే సస్పెండ్ చేయాలని వైష్ణవి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినిల భద్రతకై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో మహిళ సమాఖ్య పట్టణ అధ్యక్షురాలు దేవరం సుజాత, పశ్య వీణ, దేవరం అరుణ, పులిచింతల వీణ, ఎస్‌కె.ఆశ, పుల్లెంల ప్రమీల, జూలకంటి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానదీ జలాల హక్కుల పరిరక్షణకై కదలి రావాలి

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



కృష్ణానదీ జలాల హక్కుల పరిరక్షణకై ఈనెల 13న జరుగుతున్న సిఎం కెసిఆర్ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని 23వ వార్డ్ కౌన్సిలర్ జక్కుల వీరయ్య అన్నారు. సోమవారం వార్డులో జన సమీకరణసభలో మాట్లాడుతూ తెలంగాణలోని నల్లగొండ కృష్ణా నదీజలాలకై మరో ఉద్యమం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలి పారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్ట్‌లను కృష్ణ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగిస్తూ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నల్లగొండలో జరగబోయే భారీ బహిరంగ సభలో రైతులు, వ్యవసాయ శ్రామికులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్‌సభ్యులు కర్నె నాగరాజు, గుండ్ల రాజేష్, కొమ్మరబోయిన వెంకటేశ్వర్లు, పల్లె సంతోష్‌రెడ్డి, దాసరి వినాయకరావు, గడ్డం పర్వతాలు, కొప్పర శ్రీను,కర్నె శ్రీను తది తరులు పాల్గొన్నారు.




## వైభవంగా శ్రీస్వయంభు శంభులింగేశ్వరునికి రుద్రాభిషేకములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, హారతులు, అన్నప్రసాదవితరణ, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని శ్రీభక్త మార్కండేయ దేవాలయంలో సోమవారం శ్రీ భక్తమార్కెండేయ జయంతిని దేవాలయ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి గౌరవ అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు నాగరాజు, కోశాధికారి చెరుపల్లి నరేష్, బిక్షమయ్య, సత్యనారాయణ, గంజి సాయి, గోపి అనిల్, దీపక్, చేతన్ ఇతర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ

శాలిగౌరారం, ప్రభాతవార్త:



శాలిగౌరారం మండలం ఆకారం హైస్కూల్‌లో సోమవారం స్వపరిపాలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కలెక్టర్‌గా కే.కావేరి, డీఈఓగా జీ.పూజ, హెచ్‌ఎంగా మెర్సీరాణిగా మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా అభినయించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం ముషం వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీ.వెంకట కృష్ణా రెడ్డి, ఎస్.శేఖర్, ఎం.రవికుమార్, ఎండీ.అజీజ్ అహ్మద్, ఆకవరం శ్రీనివాసా చారి తదితరులు పాల్గొన్నారు.

## హాలియా నూతన సీఐగా రాఘవరావు

హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 12:

హాలియా నూతన సీఐగా రాఘవరావు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సీఐ గాంధీనాయక్ మహబూబ్‌నగర్ జిల్లా రూరల్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లగా రాఘవరావు శాలిగౌరారం నుంచి బదిలీపై హాలియాకు వచ్చారు. ఈసందర్భంగా కార్యాలయ సిబ్బంది, పలువురు సీఐ రాఘవరావును సన్మానించారు.



# వేటగాళ్ల ఉచ్చుకు గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృత్యువాత..

మొదటి పేజి తరువాయి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ఏరియాలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో ఆదివారం గ్రేహౌండ్స్ పార్టీ కాటారంకు వచ్చి కాటారం శివారున దిగి 600మీటర్ల దూరంలోని బ్రాహ్మణవాగు పక్క నుండి అడవిలో కూంబింగ్ నిర్వహిస్తుండగా సుమారు రాత్రి 10:15నిమిషాల ప్రాంతంలో గ్రేహౌండ్స్ జూనియర్ కమాండర్ ఆడే ప్రవీణ్(34) వేటగాళ్లు అడవిజంతువుల కోసం అమర్చిన 11కేవీ మెయిన్ లైన్ విద్యుత్ తీగలు ఎడమ చేతి మట్టకు, కుడి కాలు తొడకు పొట్టపై గాయాలై పడిపోగా వెంటనే అంబులెన్స్ ద్వారా భూపాలపల్లి 100పడకల ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు



తెలిపారు. మృతునికి భార్య లత, ఇద్దరు కుమారులు హర్ష, వివాన్‌లు ఉన్నారు. వెంటనే కుటుంబ సభ్యులకు, పై అధికారులకు సమాచారం అందించి గ్రేహౌండ్స్ పార్టీ వెంట ఉన్న ఏఆర్ కానిస్టేబుల్(స్పెషల్ పార్టీ) ఎం.లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు. మృతుడు ప్రవీణ్ ఆదిలాబాద్ జిల్లా సార్నూర్ మండలం రాజోలుగూడ గ్రామ వాసీగా తెలిపారు. జాతీయ రహదారికి అత్యంత దగ్గరలో ఆనుకొని 11కేవీ విద్యుత్ తీగలకు ఉచ్చులను అమర్చడంపై అటవీ అధికారులు ఏమేరకు విధులు నిర్వర్తిస్తున్నారో పలువురు చర్చించు కోవడం గమనార్హం. గతంలో కూడా వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగల ఉచ్చులకు బలైపోయిన సంఘటనలు ఉన్నాయి. ఏది ఏమైనా కానీ అటవీ శాఖ అధికారులు ఇంత పెద్ద ఎత్తున వేటగాళ్లు ఉచ్చులు బిగిస్తున్నా వారిని పట్టించుకొని చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు.

# ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన డీఐఈవో

*జనగామ టౌన్, ఫిబ్రవరి12 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో మూడవవిడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు రెండవ రోజైన సోమవారం ప్రారంభమైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో నిర్వహించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో ఆదివారం నుంచి మూడవ విడత ఫిబ్రవరి 11నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా, విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 405మంది విద్యార్థులు హాజరు కావాల్సిన ఉండగా 393మంది విద్యార్థులు హాజరు కాగా, 12మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యా ర్థులు 432మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 369మంది విద్యార్థులు హాజరుకాగా, 63మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థులు 162 మంది కాగా, 160మంది విద్యార్థులు హాజరు కాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజర య్యారు. ఒకేషనల్ పరీక్షకు 368మంది విద్యా ర్థులు హాజరుకావాల్సి ఉండగా 337మంది హాజరు కాగా, 31మంది విద్యార్థులు గైర్హాజరై నట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షలు నిర్వ హించిన కేంద్రాలను డీఐఈవో బైరి శ్రీనివాస్ జనగామ



పట్టణంలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ, డీఈసీ సభ్యులు కె.ఆంజ నేయరాజు జఫర్‌గడ్‌లోని మోడల్ జూనియర్ కాలేజీతోపాటు ప్రభుత్వ జూనియర్ కాలేజ్, టీఎస్‌డబ్ల్యూ ఆర్‌జెఏసీ జఫర్‌గడ్ కళాశాలలను వారు సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.

# ప్రజావాణి పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో**

*మహబూబాబాద్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త*

ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరెట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జమాండ్లపల్లి శివారు చంద్రు తండాకు చెందిన ఆంగోతు లింగమ్మ తన తండ్రి మరణించి 15సంవత్సరాలు అయిందని



మరణధృవీకరణ పత్రం ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ మండలం మల్యాల శివారు రేగడితండాకు చెందిన గణేష్ తాను డిగ్రీ పూర్తిచేసి ఉపాధి లేక ఇబ్బందిలో ఉన్నానని తన అర్హతకు తగిన ఉద్యోగాన్ని ఇప్పించాలని కోరారు. బయ్యారం మండలం కోటగడ్డకు చెందిన నల్లబెల్లి శ్రీనివాస్ తన గేదె మూడు సంవత్సరాల క్రితం మరణించిందని ఇన్సూరెన్స్ అధికారులకు వివరాలు ఇచ్చినా ఇంతవరకు స్పందన లేదని అట్టి ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించాలని కోరారు. గ్రీవెన్స్‌లో మొత్తం 114 ధరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికై ఆయా శాఖల అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో జెడ్పీసీఈవో రమాదేవి, సిపిఓ సుబ్బారావు, ఆయాశాఖల జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం బిక్షపతి గౌడ్‌కు బహుజన సాహిత్య జాతీయ అవార్డు అందజేత

**-హర్షం వ్యక్తం చేస్తున్న కుందనపల్లి వాసులు.**

*టేకుమట్ల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం లోని మారుమూల కుందనపల్లి గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్‌కు బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న బహుజన సాహిత్య జాతీయ అవార్డు అందు కున్నట్లు ఆయన సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తిరుపతిలోని సౌత్ ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ హాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన సర్ధార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్‌కు బహుజన సాహిత్య జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి



సుబ్రహ్మణ్యం, కేరళ రాష్ట్ర అధ్యక్షురాలు కళారాణి చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు. ఈ యొక్క అవార్డుకు దేశ నలుమూలల నుండి వేలాది మంది అవార్డు గ్రహీతలు హాజరయ్యారు. సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ గ్రామీణ స్థాయి నుండి మండల, జిల్లా రాష్ట్ర స్థాయి వరకు అనేక సందర్భాలలో ప్రజా సమస్యలపై పోరాడుతూ బహుజనుల ముద్దుబిడ్డగా ఎదిగినందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామంలోని గ్రామస్తు లందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో అత్యుత్తమైన జాతీయ అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా రాష్ట్ర నాయకులందరకి ప్రత్యేక కృతజ్ఞతలని, రాబోయే రోజుల్లో సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ములుగు ఆర్డీవో సత్యపాల్ రెడ్డి**

*ములుగు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :*



ప్రజావాణి దరఖా స్తులను సత్వరమే పరిష్క రించాలని ములుగు ఆర్డీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా వాణి కార్య క్రమం జరిగింది. గ్రీవెన్స్‌లో మొత్తం 7 దరఖాస్తులు రాగా అందులో 4 రెవెన్యూ, 3 ఇతర శాఖలకు సంబంధించినవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ అధికారిణి నాగపద్మజ, ఉపాధి కార్యాలయ అధికారి కుమార స్వామి, పశువైద్య అధికారి డా. విజయ భాస్కర్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ అడిషనల్ ఏఆర్ ఎస్పీగా కుమారస్వామి

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు అడిషనల్ ఎస్పీగా సి.హెచ్ కుమార స్వామి నియమితు లైయ్యారు. ఈ సందర్భంగా సోమవారం బాధ్యతలు స్వీక రించారు. అనంతరం జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్‌జి పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అంద జేశారు. కుమార స్వామి గతంలో కొత్తగూడెం, నారాయణపేట, ములుగు, ఖమ్మం జిల్లా పోలీస్ కార్యాల యాల్లో విధులు నిర్వహించారు.

## విశేష పూజలందుకున్న అభయాంజనేయస్వామి

*ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఒడవాడ నందుగల శ్రీ అభయాంజనేయస్వామి సోమవారం భక్తులచే విశేష పూజ లందు కున్నారు. అభయాంజ నేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఆలయ అర్చకులు ఉదయం గణపతి పూజ నిర్వ హించారు. అనంతరం అభ యాంజ నేయ స్వామివారికి పంచామృతాభిషేకం, అభిషేకాలు, అష్టోత్తర, సహస్ర నామార్చనలు, సింధూరార్చన, ప్రత్యేక హోమాలు నిర్వ హించారు. ఈ సందర్భగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీక రించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. సాయంత్రం పురవీధుల గుండా హనుమాన్ శోభా యాత్రను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులు గరం గరం

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

టిఎస్‌ఆర్‌టిసి కార్మికులకు తీపి కబురని గత నెల రోజులుగా రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకరన చెబుతూ రావడం జరిగింది. 2017పిఆర్సి, 2021పిఆర్సి, ఆర్టీసిని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ వేగవంతం, ఉద్యోగ భద్రత తదితర అనేక అంశాలపై తీపి కబురు వస్తుందని ఆశపడ్డ ఆర్టీసీ కార్మికులకు నిన్న చేదు అనుభవం ఎదురైందని వరంగల్ రీజినల్ టిఎస్‌ఆర్‌టిసి కార్మికులు అన్నారు. ప్రభుత్వం కేవలం బాండ్ పైజలు ఇస్తామని ప్రకటించడం తప్ప మరి ఎటువంటి తీపి కబుర్లు లేకపోవడంతో కార్మికులు గరం గరంగా ఉన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు పడ్డామని కనీసం కొత్త ప్రభుత్వంలోనైనా మా ఆశలు తీరుతాయని అనేక మంది కార్మికులు నమ్మకంతో ఉన్నారు. చేసేదిలేక చివరికి ముఖ్యమంత్రి వద్దకు 14వ తారీఖున కార్మిక వర్గం హైదరాబాద్‌లోని ప్రజావాణి దగ్గరకు వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. గత ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెట్టి కార్మికులను వంచించిన విషయం తెలిసిందే, కానీ కొత్త ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినవిధంగా రెండు పిఆర్సిలు, సిసిఎస్, పిఎఫ్ డడబ్బులు, ఉద్యోగ భద్రత, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ, యూనియన్ల పునరుద్ధరణ తదితర అనేక అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కోటి ఆశలతో ఆర్టీసీ కార్మికులు ఉన్నారు. కాబట్టి ఇప్పటికైనా మేడారం జాతరలోపు ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



మఠంపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో 95 మంది పోలీసు సిబ్బందికి స్థానచలనం

### ఆదర్శంగా పనిచేయాలి

### ఎస్పీ రాహుల్‌హెగ్డే



ప్రభాతవార్త, సూర్యాపేట : సూర్యాపేట జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్‌లలో పనిచేస్తున్న 95 మంది పోలీసు సిబ్బందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్పీ రాహుల్‌హెగ్డే తెలిపారు. పోలీసు స్టేషన్‌లలో ఐదు సంవత్సరాల సర్వీసు కాలం పూర్తి చేసుకున్న సిబ్బందికి ఆప్షన్స్ ప్రకారం ఎస్పీ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించి సీనియార్టీ ప్రకారం బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .. ఎక్కడ పనిచేసిన మార్గదర్శకంగా ఆదర్శంంగా పనిచేయాలని అన్నారు. సిబ్బంది కోరుకున్న పోలీసు స్టేషన్‌కు బదిలీ చేయడం సంతోషం అన్నారు. ఎస్పీకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు. ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. సమస్యలు వస్తే అదికారులకు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లా పోలీసు కార్యాలయంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎస్పీ ప్రారంభించారు. సువెన్ ట్రస్ట్ సౌజన్యంతో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సిబ్బంది మినరల్ వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్‌రెడ్డి, డీఎస్పీ నాగభూషణం, ఆర్ఐ నర్సి ంహా, శేషగిరిరావు, రాయుడు, వెంకట్‌రెడ్డి, రాంచదర్‌గౌడ్, శ్రీకాంత్, రఫీ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. 8 ఫిర్యాదులు వచ్చాయి. సమస్యలను చట్టపరంగా పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు.

## ఐదు నెమళ్లు మృతి



మోతె, 12ఫిబ్రవరి, ప్రభాతవార్త:

జాతీయ పక్షి అయిన ఐదు నెమళ్లు మృతి చెందిన సంఘటన సోమవారం మండల పరిధిలోని రాఘవపురం క్రాస్ రోడ్డు వద్ద గల దుశర్ల సత్యనారాయణ వ్యవసాయ క్షేత్రంలో చోటు చేసుకుంది. మృతి చెందిన నెమళ్లను పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. నెమళ్ల మూడురోజుల క్రితం మృతి చెంది ఉంటాయని, పొలాల్లో వేసిన గుళికల మందు తిని ఉంటాయని, విషప్రభావం వలన చనిపోయి ఉంటాయని వైద్యాధికారి తెలిపారు. చనిపోయిన నెమళ్లకు వైద్యపరీక్షలు నిర్వహించి ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు అధికారులు గోవర్ధన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్శుధ్యం పక్కాగా జరగాలి

-ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

-సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి

-అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక



ప్రభాతవార్త సూర్యాపేట: జిల్లాలో పారిశ్శుధ్య పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ.వెంకటరెడ్డితో కలిసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో పారిశ్శుధ్య పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా చూడాలని, అలాఏ హరితహారంలో నాటిన మొక్కలకు నీటి వసతి కల్పించాలని సూచించారు. గ్రామాల్లో జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలకుండ వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ప్రజావాణిలో వివిధ భూ సమస్యలకు సంబంధించి 17 దరఖాస్తులు వచ్చాయని, అలాగే ఇతర శాఖలకు సంబంధించి 26 దరఖాస్తులు, మొత్తం 43 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ప్రజావాణిలో ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రామారావు నాయక్, డీఈఓ అశోక్, డీడబ్ల్యూఓ జ్యోతి పద్మ, డీటీడీఓ శంకర్, వివిధ శాఖల అధికారులు, దరఖాస్తు దారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సదరం ఇబ్బందులు తొలగించాలి

### అదనపు కలెక్టర్‌కు వినతిపత్రంలో కోరిన డిసిసి ఉపాధ్యక్షులు మన్సూర్ అలీ



హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : వికలాంగుల సదరం సర్టిఫికెట్ పొందడానికి స్లాట్ల నమోదులో ఉన్న ఇబ్బందులను తొలగించాలని కోరుతూ సోమవారం అదనపు కలెక్టర్ చక్ర ప్రియాంకకు డిసిసిమాజీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీ వినతిపత్రం అందించి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో వైకల్యం కలిగిన దివ్యాంగులు తెలంగాణ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పెన్షన్లు పొందడానికి అవసరమైన సదరం సర్టిఫికెట్ ఆన్‌లైన్‌లో స్లాట్‌లో నమోదులో ఉన్న సాంకేతిక ఇబ్బందుల వల్ల అనేక ఇబ్బందులు పడుతూ ఆవేదన చెందుతున్నారని అదనపు కలెక్టర్‌కు వివరించారు. వైకల్యం సర్టిఫికెట్ పొందడానికి మీ సేవా కేంద్రాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికి వెళ్లిన సమయాలలో సంబంధిత సైట్ ఇబ్బందులు తలెత్తి ప్రతిరోజు వైకల్యం ఉన్న దివ్యాంగులు చాలా ఇబ ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులకు ఈ సాంకేతిక ఇబ్బందిని సరిచేసేలా చూసి దివ్యాంగులకు సర్టిఫికెట్ వచ్చేలా న్యాయం చేయాలని ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్ టర్‌ను ఈ సందర్భంగా కోరారు.

## బిఆర్ఎస్ పోరాటంతోనే కృష్ణ జలాలపై కాంగ్రెస్ తీర్మానం చేసింది

### నేడే నల్లగొండలో భారీ బహిరంగ సభ

### హాజరుకానున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్

### సభాస్థలిని పరిశీలించిన మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు



నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పోరాటంతోనే కృష్ణా జలాలపై కాంగ్రెస్ అసెంబ్లీలో తీర్మానం చేసిందని, తప్పు చేసి కాంగ్రెస్ పార్టీ దొరికిపోయిందన్నారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 13వ తేది నల్లగొండ పట్టణంలోని మాజీ సిఎం కెసిఆర్ హాజరయ్యే ఛలో నల్లగొండ సభ ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంతో కాంగ్రెస్ లోపాయకారి ఒప్పందం చేసుకుందామని అందుకే సిఎం రేవంత్‌రెడ్డి అప్పనంగా కృష్ణా ప్రాజెక్టులను అప్పచెప్పారన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసమని నిండు సభలో అబద్దాలు చెప్పడం కాంగ్రెస్‌కు అలవాటు అన్నారు. సిఎంగా కెసిఆర్ ఉన్నప్పుడు సాగర్ ప్రాజెక్టును ఆక్రమించడానికి ఏపి వస్తే మేమే తరిమేశమన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ సిఎం,మంత్రులు సాగర్ ప్రాజెక్టుకు ఎందుకు వెళ్ళడం లేదు? అక్కడ కేంద్ర బలగాలు ఎందుకు ఉన్నాయని అని ప్రశ్నించారు. కృష్ణా జలాల హక్కులపై బిఆర్ఎస్ పోరాటంతోనే కెఆర్ఎంబికి అప్పగించలేదని కాంగ్రెస్ తీర్మానం చేసింది. కెసిఆర్ ఈనెల 13న నల్లగొండ పట్టణానికి బయలుదేరారు అనగానే కాంగ్రెస్ వాళ్ళకు వెన్నులో వణుకు పుట్టిందన్నారు. ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల నుండి ప్రజలు, అన్నదాతలు సభకు భారీగా హాజరుకానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు. అన్నదాతలు పార్టీలకు అతీతంగా తరలి వస్తున్నారు. ఇది రైతు గర్జన సభ అని అన్నారు. రైతులు పిడికిలి బిగిస్తే ఎంత పెద్ద పార్టీ అయినా భస్మం అవుతుందన్నారు. తమ కళ్ళ ముందే నీళ్ళు పోతుంటే రైతులు తట్టుకోలేక పోతున్నారని చెప్పారు. ఈనెల 13వ తేది మధ్యాహ్నం 3 గంటలకు కెసిఆర్ సభకు వస్తున్నట్లు తెలిపారు. ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభ స్థలిని మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాధరి కిషోర్‌కుమార్, జీవన్‌రెడ్డి, రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి, నాయకులు గుత్తా అమిత్‌రెడ్డితో పాటు పలువురు రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులతో కలిసి జగదీష్‌రెడ్డి పరిశీలించారు.